


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల


గురువారం 12 డిసెంబర్ 2024 | 12 పేజీలు


# ఇందిరమ్మ ఇండ్లకు ప్రతిబంధకాలు




- యాప్ ఓకే చేస్తేనే ఇల్లు మంజూరు
- ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగానే పరిశీలన
- ప్రారంభమైన ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపిక





సూర్య కోనరావుపేట

కాంగ్రెస్ అధికారం చెపట్టిన తర్వాత ప్రజాపాలనలో లబ్ధిదారులు అడిగిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తారు. ఇంకా పేదలు మిగిలుంటే తర్వాత ఎంపిక చేస్తామని చేప్తున్నారు. నిరుపేదలయ్యి ఉండి గతంలో ఇంటి నిర్మాణం కోసం సహకారం తీసుకోకుంటేనే ఇప్పుడు ఎంపిక చేయబడతారు. ఇల్లు నిర్మాణంలో ఉన్నా... రేషన్ కార్డు లేని వారిని యాప్ తిరస్కరిస్తుందని తెలియడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నుంచి ఎంపిక చేయబడుతున్న ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని అర్హులయిన ప్రతి ఒకరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీలు కోరుతున్నారు. 2లో..

### ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు
## పకడ్బందీగా సేకరించాలి

- ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలనకు ఒక సర్వేయర్ నియామకం
- పకడ్బందీగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలి
- డిసెంబర్ 14 న డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవము
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




సూర్య కరీంనగర్ ప్రతినిధి

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 80 లక్షల మంది వివరాలను డిసెంబర్ నెలాఖరు లోగా పకడ్బందీగా సేకరించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ బుర్ర వెంకటేశం, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, నూతన డైట్ మెనూ (మిగతా 2లో)




### జాతీయ లోక్ అదాలత్‌ను
## కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

- రాజీమార్గమే రాజామార్గం - పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

సూర్య-గోదావరిఖని:



ఈ నెల 14వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని, లోక్ అదాలత్ ద్వారా న్యాయస్థానాల్లో సత్వర న్యాయం జరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. రాజీపడదగిన కేసుల్లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసుల్లో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో (మిగతా 2లో)

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి



-మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాలయం ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య రాజన్న సిరిసిల్ల

(వివరాలు 2లో)

# ఇందిరమ్మ ఇండ్లకు ప్రతిబంధకాలు

**(మొదటి పేజీ తరువాయి)**

ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక సోమవారం నుంచి ప్రారంభమైయ్యింది. ఇప్పటికే ఎంపీడీఓలు, ఇతర ప్రత్యేక అధికారులు పంచాయితీ కార్యదర్శులు, ఇతర సిబ్బందితో సమావేశం అయ్యి దిశానిర్దేశం చేశారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లు జరగకూడదని చెబుతున్నా... క్షేత్ర స్థాయిలో అధికార పార్టీ నాయకుల ప్రమేయంతో రాజకీయ రంగు పులుముకుంటుందని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. లబ్దిదారుల ఎంపిక సమయంలో గ్యాస్, కరెంటు బిల్లు, ఫించను కార్డు, ఆధారకార్డు తదితర వాటిని ప్రామాణికంగా చూసే అవకాశాలు ఉన్నాయి. మహిళలనే లబ్దిదారులుగా ఎంపిక చేస్తారు. మహిళలు పెద్దవారు లేని సమయంలో రెండో అవకాశం చెప్పలేదు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిని తెల్ల రేషన్ కార్డు ద్వారా గుర్తిస్తారు. మొదట పుట్టుకతో వికలాంగులైనా వారిని ఎంపిక చేస్తారు. వీరికి సదరన్ ధృవీకరణ పత్రం గ్రామవాసి అయ్యి ఉండాలి. అప్పుడే పంచాయితీ సెక్రటరీ దగ్గర ఉన్న యాప్ ఓపెన్ అయ్యి అర్హులను తేల్చుతుంది.తన దగ్గర ఉన్న యాప్ ద్వారా పంచాయితీ సెక్రటరీ అర్హులను గుర్తించి పై అధికారులకు నివేదిక ఇస్తారు. మొదట ఇల్లు గోడలు, ఆతర్వాత లోపల గదుల నిర్మాణం పై కప్పు వంటివి పోటోలు తీసి రికార్డు చేస్తారు. అన్ని నిబంధనలు పూర్తైనా తర్వాతనే యాప్ అర్హులను ఎంపిక చేస్తుందని అధికారులు చెబుతున్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లకు లబ్దిదారులను ఎంపిక చేస్తారని సమాచారం. మండలానికి సుమారు 1500 ఇండ్లు అవసరం ఉంటుందని తెలిపారు.మండలానికి ప్రభుత్వం ఇచ్చే 500 ఇండ్లు ఏమూలకు సరిపోయేలాలేవు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇండ్లను మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## సొంతింటి కోసం ఎదురు చూసినా ఫలితం లేదు

**- గంగుల లక్ష్మీరాజం, కూలీ**

నేను అప్పు చేసి ఒక గదిని నిర్మించుకున్నాను. తెలంగాణ ప్రభుత్వం యాప్ పేరుతో మాకు ఇల్లు రాకుండా చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాలకు తాలలేక పైన రేకులు వేసుకుంటే ఇప్పుడు యాప్ ఆ రేకులు ఉంటే ఇల్లు లేకుండా చేస్తుందంట.

## లబ్ధిదారుల ఎంపికలో సహకరించాలి.

**- శంకర్ రెడ్డి, ఎంపీడీఓ, కోనరావుపేట**

సోమవారం నుంచి ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక మొదలయ్యింది.నిజమైన లబ్ధిదారుల ఎంపిక విషయంలో నిజాలు చెప్పి అధికారులకు సహకరించాలి. నిజానిజాలు చెప్పి నిజమైన లబ్ధిదారుల ఎంపికకుసహకరించాలి.

## అర్హులైనా ప్రతి ఒకరికీ సొంతిల్లు నిర్మించి ఇవ్వాలి

**- చెన్నమనేని శ్రీకుమార్, మాజీ జడ్పీటిసి కోనరావుపేట**

మండలంలో దారిద్రరేఖకు దిగువన అనేక మంది పేదలున్నారు. వారికిసొంతింటి కోసం ఏళ్ల తరబడి కలలు కుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్ సాంకేతిక కారణాలతో పేదలు అర్హత కోల్పోయే అవకాశం ఉంది. ఇప్పటికైనా యాప్ లో కొన్ని నిబంధనలను మార్చి అర్హులైనా ప్రతి ఒక్కరికి సొంతిల్లు నిర్మించి ఇవ్వాలి.


# ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాలు పకడ్బందీగా సేకరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

పెంపు ప్రారంభోత్సవం కార్యక్రమం, సంక్షేమ హాస్టల్స్ తనిఖీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నేపథ్యంలో మనం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ డిసెంబర్ 9 వరకు ఘనంగా నిర్వహించిన వేడుకలకు మరియు సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా పూర్తి చేసిన నందులకు జిల్లా కలెక్టర్లను, అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. డిసెంబర్ 5న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రజాపాలన ద్వారా మనకు సుమారు 80 లక్షల వరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా 80 లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు డిసెంబర్ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పంచాయతీలలో,మున్సిపాలిటీలలో,కార్పొరేషన్లలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను నియమించామని, వీరిని సమన్వయం చేసుకుంటూ వివరాల సేకరణ జరగాలని, షెడ్యూల్ ముందస్తుగానే ఇందిరమ్మ కమిటీల ద్వారా ప్రజలకు తెలియజేయాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం మనం ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సేకరించే డేటా రాబోయే 4 సంవత్సరాలు ఉపయోగ పడుతుందని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని పక్కాగా వివరాల సేకరణ ఉండాలని అన్నారు. ఈ సర్వేలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫోటో నమోదు చేయాలని అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పిల్లలకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డైట్ చార్జీల పెంపు లాంచ్ కార్యక్రమంతో పాటు ఈ విద్యా సంస్థలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని, ఈ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన ఆహారం అంది దిశగా కృషి చేయాలని అన్నారు. హస్టల్స్ కు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, ఇందులో అధికంగా నూక వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయని వీటిని పరిశీలించి కలెక్టర్లు నాణ్యమైన బియ్యం, విద్యాసంస్థలకు చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి నుండి కలెక్టర్ పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, గ్రూప్ 2 మానిటరింగ్ పవన్ కుమార్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డియువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.కరీంనగర్ పట్టణం 11 డివిజన్ బిజెపి నాయకుడు కోట శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జిపి యంగ్ స్టార్స్ క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు ,బ్యాట్లను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసే ప్రోగ్రాం నిర్వహించారు.. ప్రోగ్రాం నిర్వాహకులు, బిజెపి నాయకులు కోట శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ 11వ డివిజన్ లో ఉన్న యువత క్రీడల్లో రాణించడానికి తన వంతు ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు, బ్యాట్లు అందించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో క్రీడాకారులకు మరిన్ని సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, బొంత కళ్యాణ్ చంద్ర,రాష్ట్ర మహిళా మోర్చా సభ్యురాలు గాయత్రి, మానకొండూరు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కత్తి ప్రభాకర్ గౌడ్ , 11 డివిజన్ ఇంఛార్జ్ భాస్కర్, బూత్ అధ్యక్షులు కనకరాజు, భూమయ్య, విజయ్,మానకొండూరు జిల్లా నాయకులు బైరి శ్రీను, విజయ్, సత్యం, బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు..

## భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలలో గీతా జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో భగవద్గీత యొక్క విలువలు, జ్ఞానాన్ని ప్రసాదించే ఒక అద్భుతమైన వేదికగా మారింది. గీతా జయంతి అనగా భగవద్గీత పుట్టినరోజు సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్ముడు అర్జునుడికి చేసిన జ్ఞాన బోధ. ఇంత మంచి సుదినాన్ని విద్యార్థులు భగవద్గీతలోని శ్లోకాలను సాహిత్యంతో పఠించారు. భగవద్గీత మహత్యాన్ని తెలియజేసే భావోద్వేగమైన నాటికను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. భగవద్గీతలోని సందేశాల ప్రాముఖ్యతను అద్భుతంగా వివరిస్తూ జీవనానికి మార్గదర్శకత్వాన్ని చూపించారు. గీతా జయంతి సందర్భంగా జరిగిన ఈ వేడుకలు పిల్లలలో ఆధ్యాత్మికతను, భారతీయ సాంప్రదాయాలపై గౌరవాన్ని పెంపొందించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని భగవద్గీత పఠనం మన జీవితానికి ఎంత ముఖ్యమో, అవగాహన పొందారు. ఈ సందర్భంగా పాఠశాలల ఛైర్పర్సన్ బి. రమణ రావు మాట్లాడుతూ భగవద్గీతలోని జ్ఞానము, ధార్మిక విలువలు జీవితానికి మార్గం చూపుతాయి. అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, వైస్ ప్రిన్సిపల్, కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు.




## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**-మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాలయం ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాలయాన్ని కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా విద్యాలయం ఆవరణ స్వచ్ఛత, పరిశుభ్రతను అలాగే స్టోర్ రూంలోని బియ్యం, కూరగాయలు, గుడ్లు, ఇతర ఆహార పదార్థాలు వారు పరిశీలించారు. విద్యార్థుల కోసం ఆహారం సిద్ధం చేస్తుండగా, నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించారు. అనంతరం విద్యార్థులకు పలు అంశాలపై ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. విద్యాలయం ఆవరణ స్వచ్ఛంగా.. పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు సిద్ధం చేసే ఆహార పదార్థాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. కుక్, సహాయకులు నిబంధనల ప్రకారం రక్షణ చర్యలు తీసుకుంటూ విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి

**(మొదటి పేజీ తరువాయి)**

కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారం తో సత్వర పరిష్కారం పొందవచ్చునని అన్నారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్ళు, పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందనే విషయాన్ని కక్షిదారులు గుర్తుంచుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## బూత్ స్థాయి సంస్థాగత ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి**

**సూర్య తిమ్మాపూర్**



ప్రతీ బూత్ లో నిర్వహించిన పార్టీ సభ్యత్వం మేరకు బూత్ కమిటీ కి ఎన్నికలు నిర్వహించేందుకు ఆయా బూత్ పరిధిలోని సీనియర్ నాయకులు పార్టీ నిర్దేశించిన ప్రకారం ఏర్పాట్లు చేసుకోవాలని బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బూత్ సభ్యత్వాలు, క్రియాశీల సభ్యుల సమాచార సేకరణ, సంస్థాగత ఎన్నికల విషయంలో మండలంలోని శక్తి కేంద్రాల ఇంచార్జి లతో మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్బంగా ముఖ్య అతిధిగా హాజరైన వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ బూత్ లో జరిగిన సభ్యత్వం ప్రకారం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. క్రియాశీల సభ్యత్వాలకు సంబం దించిన ఫారాలను జిల్లా పార్టీ కి అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర నాయకులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు,సంఘటన పర్వ్ మండల ఇంచార్జి నర్సింహారాజు,మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్య దర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, మోర్చా జిల్లా నాయకులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, ఎర్రోజు లక్ష్మణ్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి,అరుకాల సత్యనారాయణ,బుడిగే మహేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**సూర్య మల్యాల...**



మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన దొనకొండ లింగయ్య మరణించడంతో బుధవారం బిజెపి సీనియర్ నాయకులు కొక్కెర మల్లేష్ యాదవ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం నిత్యావసర వస్తువులు తో పాటు 3 వేల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఓడ్నాల మారుతి ముద్దం నరేష్ తిరుపతి కొత్తూరు స్వామి తదితరులు పాల్గొన్నారు



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## గోవధ-శాలకు కోడలు అమ్ముకోవడం హేయమైన చర్య

**- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెలు అక్రమ రవాణా బాధ్యులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని బిజేపీ పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కోడెల అక్రమ తరలింపు విషయంలో ఎలాంటి సంబంధం లేదని ఈవో చెప్పడం, ఎవరికి సిఫారసు చేయలేదని స్వయాన దేవదాయ శాఖ మంత్రి చెప్పడం జరిగిందని తెలిపారు. కానీ మాదాసు రాంబాబు అనే వ్యక్తిపై గీసుకొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడం, అక్కడి పోలీస్ విచారణలో తాను వేములవాడ దేవాలయం నుండి కోడేలు తెచ్చుకున్నానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.స్వయానా దేవదాయ శాఖ మంత్రి సిఫారసు లేఖపై వారి అనుచరుడైన మాదాసు రాంబాబు 66 కోడెలను అక్రమంగా తీసుకెళ్లడం, దానిలో దాదాపు 28 కోడేలు గోవధశాలకు అమ్ముకోవడం ఇలాంటి సంఘటన చాలా హేయమైన సంఘటనగా పరిగణిస్తున్నామన్నారు. ఇట్టి విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే వెంటనే ఇలాంటి సంఘటనకు పాల్పడినటువంటి దేవాదాయ శాఖ మంత్రిని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలన్నారు. ఇట్టి సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నిర్లక్ష్యంగా వ్యవహరించిన బాధ్యులైన దేవాలయ అధికారులకు సస్పెండ్ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చెప్పి భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. సంబంధం లేదని చెప్పినటువంటి దేవాదాయ శాఖ మంత్రి మంత్రి వారు ఇచ్చినటువంటి సిఫారసు లెటర్ వల్లనే ఈ సంఘటన జరిగింది కాబట్టి, ఈ సంఘటనపై బాధ్యత వహించి శ్రీ రాజరాజేశ్వర స్వామికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే పూర్తి విచారణ జరిపి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ పవిత్రతను, హిందువుల మనోభావాలను భక్తుల మనోభావాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడిసె మనోజ్, రేగుల రాజకుమార్, నామాల శేఖర్, కోరెపు నరేష్, ఖమ్మం పృథ్వీరాజ్, బండి నరేష్, కోరేపు వెంకటేష్, శ్రావణ్, నగేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- వేములవాడ టియుడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్**

**సూర్య, వేములవాడ**



సినీ నటుడు మోహన్ బాబు కుటుంబ సభ్యులు, ఆయన అనుచరులు విధి నిర్వహణలో ఉన్న టీవీ ఛానల్, ఇతర మీడియా ప్రతినిధులపై దాడి చేయడాన్ని జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే హెచ్ 143 వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. బుధవారం వేములవాడ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ ఎమ్మార్వో జి.రజితకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, సయ్యద్ లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్లు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా మీడియా మిత్రులు కవరేజ్ కి వెళ్ళిన రిపోర్టర్ల పై సినీ నటుడు మోహన్ బాబు అతని బౌన్సర్లు,కుటుంబ సభ్యులు దాడి చేయడానిపై తీవ్రంగా మండిపడ్డారు.జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి జర్నలిస్టులను హక్కులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ పక్షాన డిమాండ్ చేశారు. వారి సినిమాల ప్రమోషన్లకు వారి చేపట్టే కార్యక్రమాలకు మీడియా వినియోగించుకుంటారు. కుటుంబ వ్యవహారాలు రోడ్డుకు రావడం, కవరేజ్ కి వెళ్ళిన వారిని దూషించి, దండించడం వారి చానల్లో మైకులను లాక్కోవడం సరైన పద్ధతి కాదని వారన్నారు. బేషరతుగా మీడియా ప్రతినిధులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసును నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు పాశం భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్, నేరెళ్ల కమలాకర్, దెబ్బేటి ప్రవీణ్, కృష్ణారెడ్డి, విష్ణు, ఆసిమ్ ఖాన్ ,మహేష్, శ్రీరామోజు వేణు, ఎంఏ.ఇమ్రాన్, పంపరి నాగరాజ్, పుట్ట దీపక్, సోహెల్, ప్రసాద్, శ్రీధర్లు పాల్గొన్నారు.

## ఘనంగా భాషోత్సవాల ముగింపు

**- ప్రాంతీయ దుస్తుల్లో మెరిసిన విద్యార్థులు**

**- భిన్నత్వంలో ఏకత్వాన్ని చూపడమే భారతీయత అని పిలుపు**

**సూర్య, వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాలలో భారతీయ భాషా ఉత్సవాల ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయురాలు నన్నపరాజు ఉమారాణి మాట్లాడుతూ, ప్రపంచంలో విభిన్న సంస్కృతి సాంప్రదాయాలు కలిగి ఉన్న దేశం భారతదేశం అని, దేశంలో ఎన్ని రాష్ట్రాలు ఉన్నా, ఎన్ని భాషలు ఉన్నా, ఎన్ని సంస్కృతులు ఉన్నా, ఎన్ని సంప్రదాయాలు ఉన్నా, భిన్నత్వంలో ఏకత్వాన్ని చూపడమే భారతీయుల లక్షణమని అన్నారు.అంతకుముందు స్వాతంత్ర సమరయోధుడు కవి రచయిత సుబ్రహ్మణ్య భారతి 142వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండాలని అన్నారు.అనంతరం విద్యార్థులు వివిధ ప్రాంతాలకు మతాలకు సంబంధించిన దుస్తులు ధరించి భారతీయులందరూ ఒకటేనన్న సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగళ శ్రీనివాస్ ఉపాధ్యాయులు ప్రేమ్ సాగర్, బలరాం నాయక్, శ్రీనివాస్, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిధి

**సూర్య, కోనరావుపేట**



నిరుపేదలకు ఆర్థిక భరోసా గా సీఎం సహాయనిధి నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం బావుసాయిపేట (రామన్నపల్లె) గ్రామానికి చెందిన గుంటి మమత కు సీఎం సహాయనిధి నుండి మంజూరైన 28 వేల 500 రూపాయల విలువైన చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన లబ్దిదారుకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వమని,పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నారని అన్నారు.మండలంలో అనేక అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారని అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుపేదలు కార్పొరేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎం సహాయనిధి దరఖాస్తు చేసు కున్న ప్రతి ఒక్కరికి ఆపద్భాంధవుడిగా సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు చేపించినా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్కు లబ్దిదారులు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఎక్కలదేవి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బైరగోని నందు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చిగుర్ల దేవయ్య, పర్శరాములు, బర్కం పర్శరాములు, సురేంద్రబాబు, చీటి సతీష్ రావు, సంజీవ్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూతనిచ్చిన కౌన్సిలర్

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణం వెంకంపేటకు చెందిన మహమ్మద్ రౌఫ్-కరీమ బీల కుమారుడు మహమ్మద్ నదీమ్ వివాహం సందర్భంగా స్థానిక 36 వార్డ్ కౌన్సిలర్ కల్లూరి రాజు 50 కిలోల బియ్యాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వరుని బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య, కోడూరి మల్లేశం, సిరిగిరి శేఖర్,లింగంపెల్లి దేవయ్య,గోక లక్ష్మీ రాజాం,గెంట్యాల తులసీదాస్, అడిగొప్పుల దేవదాస్, బొల్లి అంబదాస్, బింగి శ్రీధర్లు పాల్గొన్నారు.

## నేడు అయ్యప్ప పడిపూజ

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని గచ్చుబావి ఆవరణలో నేడు నిర్వహించనున్న అయ్యప్ప స్వామి మహ పడిపూజ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని అయ్యప్ప సేవా సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా డిసెంబర్ 12వ తేదీన గూడెం గురుస్వామి చక్రవర్తుల పురుషోత్తమా చారి చేతుల మీదుగా మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండగ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మాలాధారణ స్వాములు పాలు పంచుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని భక్తులందరూ స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## మృతుని కుటుంబానికి చేయుత

**- నిరుపేద కుటుంబానికి రూ. 50,900/- అందజేత**

**సూర్య, గంభీరావుపేట**



నిరుపేద కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన షేక్ ముస్తాక్ బాబా అనే యువకుడు రెండు రోజుల క్రితం అనారోగ్యంతో ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. ఆ నిరుపేద కుటుంబానికి ముస్లిం కమ్యూనిటీ సభ్యులు గ్రామస్తులు ఆర్థిక సహాయం అందజేసి మృతుడి కుటుంబానికి అండగా నిలిచారు. దాతల సహకారంతో అందించిన రూ. 50,900/- తక్షణసాయంగా కుటుంబానికి మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అదీల్ గ్రామస్తుల చేతుల మీదుగా అందజేశారు.

## మల్లికార్జున స్వామి గుడి నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో మల్లన్న స్వామి గుడి నిర్మాణానికి గ్రామస్తుల సహకారంతో స్థానిక గౌడ కులస్తులు బుధవారం రోజున భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్నారై మోతే రాములు గుడి నిర్మాణానికి గాను 10 లక్షల రూపాయలు, అయ్యప్ప సేవా సమితి వారు మేడలమ్మ విగ్రహాలు ప్రముఖ వ్యాపారవేత్త లింగాల మల్లయ్య శివలింగము నంది విగ్రహాలను ఇస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సినీనటుడు మోహన్ బాబుపై చర్యలు తీసుకోవాలి

**సూర్య, వేములవాడ**



సినీ నటుడు మోహన్ బాబు యొక్క కుటుంబ కలహాలకు సంబంధించిన వార్తను కవరేజ్ చేయుటకు వెళ్లిన పాత్రికేయులపైన మోహన్ బాబు దాడికి పాల్పడడాన్ని బీఆర్ఎస్ నాయకులు, మాజీ సెస్ డైరెక్టర్ పోలాస నరేందర్ ఖండించారు. పాత్రికేయులపై దాడులు సరైందికాదని, దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబుపైన చట్ట పరంగా తగిన చర్యలు తీసుకోవాలని, విధి నిర్వహణలో నున్న మీడియా ప్రతినిధులపై ఇలాంటి దాడులు మళ్లీ జరుగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పట్టభద్రుల సంక్షేమానికి కట్టుబడి ఉంటా

**- ఎమ్మెల్సీ అభ్యర్థి “అల్ఫోర్స్” డాక్టర్ వి. నరేందర్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

పట్టభద్రుల శ్రేయస్సు తన ప్రధాన లక్ష్యమని వారిని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే తన ప్రధాన ధ్యేయమని కరీంనగర్- అదిలాబాద్ -నిజామాబాద్ -మెదక్ పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి “అల్ఫోర్స్” డాక్టర్ వి. నరేందర్ రెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనలో భాగంగా పలు విద్యాసంస్థలను సందర్శించిన సందర్భంగా మాట్లాడారు. పట్టభద్రుల అభివృద్ధికి మూలమని వారికి అన్ని రకాలుగా చేయూతనివ్వడమే ప్రధాన ధ్యేయమని ప్రతి పట్టభద్రుడు సమాజ అభివృద్ధికి చేయూత ఇవ్వాలన్నారు.ఆదర్శంగా ఉండే విధంగా ప్రవేట్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత ఆరోగ్య భీమా కల్పించడానికి కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యంగా పట్టభద్రులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన ఎజెండా అని




చెప్పారు. పోటీ పరీక్షల ఆశావాహులకు పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా వారి సౌకర్యం ఆన్లైన్ క్లాసెస్ సైతం ప్రవేశపెట్టి పట్టభద్రుల ఉద్యోగ కల్పనను ఒక ట్రెండ్ ని సృష్టించడంలో సఫలీకృతుల మైనమని హర్షం వ్యక్తం చేశారు. జగిత్యాల పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గణిత ఫోరం జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి మాథ్స్ టాలెంట్ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ సేవలు చాలా గొప్పవి అన్నారు. వారు అందించిన సేవలు చారిత్రాత్మకమైనవి గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ వారి రూపొందించిన అంశాలను ప్రాచుర్యంలో తీసుకురావడమే కాకుండా వారు ఏర్పరచుకున్న లక్ష్యాలను సాధించడమే ప్రణాళికగా ముందుకు సాగాలన్నారు. విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా నిరవధిక సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు సంఘీభావం తెలిపి వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

## జర్నలిస్టులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- రాయికల్ ప్రెస్ క్లబ్ (జేఏసీ)**

**సూర్య, రాయికల్**

సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్ట్లపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాయికల్ మండల ప్రెస్ క్లబ్(జేఏసీ)అధ్యక్ష, కార్యదర్శులు వాసరి రవి, కడకుంట్ల జగదీశ్వర్ అన్నారు.మీడియా ప్రతినిధులు,జర్నలిస్టులపై ఇలాంటి దాడులు మీడియా స్వేచ్ఛను అణచివేతకు,ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ప్రయత్నంగా పరిగణించ బడతాయన్నారు. జర్నలిస్టులు సమస్యలను సమాజానికి అవగాహన కల్పించడంలో,ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనీ,ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య విలువలకు అవమానం అని అన్నారు.మీడియా స్వేచ్ఛను నిర్భయంగా ప్రోత్సహించేందుకు, జర్నలిస్ట్ల హక్కులను సంరక్షించేందుకు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జర్నలిస్టులపై జరిగిన దాడి ఘటనపై దర్యాప్తు జరిపి, బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.సినీ పరిశ్రమ, ఇతర ప్రముఖులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ కోశాధికారి మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి,చింతకుంట సాయికుమార్, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్, సాంస్కృతి కార్యదర్శి రాజు రెడ్డి,సీనియర్ పాత్రికేయులు, నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు సింగిడి శంకరయ్య,నాగమల్ల శ్రీకర్,గుర్రాల వేణు, ఎండి ముజాఫర్, బొమ్మకంటి వెంకటరమణ,బొంగోని శ్రీనివాస్,పటేల్ నరేందర్ రెడ్డి,ఎండీ. రసూల్, రవి, కార్యవర్గ సభ్యులు కళ్లెం శ్రీనివాస్,ఇమ్మడి విజయ్,లింబాద్రి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బూత్ కమిటీల నియామకం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలోని భీమ నుదుబ్బలో బుధవారం శక్తి కేంద్రం ఇంచార్జ్ లను జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్ ఆధ్వర్యంలో 1వ, 13వ, 15వ వార్డులలో 143,144,145,146 బూతులలో నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి బూతు కమిటీలకు సుదవేని కీర్తన,గడ్డం రాజశేఖర్, నారవేణి అశోక్, అందుర్తి రమేష్లను అధ్యక్షులుగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం మన భావి తరాల భవిష్యత్తు కోసం బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం అహర్నిశలు కష్టపడుతున్న మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీని బలపరచాలని బిజెపి పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్ని వర్గాలు సుఖశాంతులతో జీవిస్తున్నారని,అందుకే ఢిల్లీలోనే కాదు గల్లీలో కూడా భారతీయ జనతా పార్టీని గెలిపించాలని దానికి బూత్ స్థాయిలో కమిటీ పటిష్టంగా ఉండాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ బిజెపి అధ్యక్షులు బింగి వెంకటేష్ ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రాచకొండ యాదగిరి బాబు, బిజెపి సీనియర్ నాయకులు పోతుగంటి శ్రీనివాస్, ఇల్లెందుల కీర్తి కుమార్, పోతుగంటి లవ కుమార్, చింతకింది రాజేశం, దువ్వాక శంకర్, నారవేణి విజయ్, గడ్డం శ్రీనివాస్, పోతుగంటి రవి, మద్దుల హరీష్, గంగాధర్, కళ్యాణ్, కంటాల శివ, గట్ల నిఖిల్ సాయి, పోదుగంటి శ్రావణ్ కుమార్, భరత్, నవదీప్, మని, వర్షిత్, హర్షిత్ మరియు బూతు మహిళలు సభ్యులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## తీవ్ర చలి ప్రభావంతో విద్యార్థులకు అస్వస్థత

**- చికిత్స అనంతరం పాఠశాలకు తిరిగి పంపిన అధికారులు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**





జగిత్యాల జిల్లాల్లో సారంగాపూర్ మండల కస్తూర్బా గాంధి స్కూల్లో ఉదయం చలి తీవ్రత ఎక్కువ కావడం వలన ఆరుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వలన శ్వాస సంబంధిత ఇబ్బంది, కళ్ళు తిరుగుతున్నాయని పలువురు విద్యార్థులు స్కూలు బాధ్యులకు తెలపడంతో వెంటనే స్పందించిన వారు విద్యార్థులను ముందస్తుగా జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులను పరీక్షించిన వైద్యులు విద్యార్థులందరూ ఆరోగ్యకరంగానే ఉన్నారని తెలిపారు. పరిస్థితి నార్మల్ అని తేలడంతో ఆరుగురు విద్యార్థులని డాక్టర్స్ పరిశీలనలో సాయంత్రం వరకు ఉంచి తిరిగి యదావిధిగా పాఠశాలకు పంపించారు.

## సహకార సంఘాల అభివృద్ధికి సి.ఎస్.సి ల తోడ్పాటు

**సూర్య జగిత్యాల**



సహకార సంఘాల అభివృద్ధికి కామన్ సర్వీస్ సెంటర్లు తోడ్పాటునందిస్తున్నాయని జిల్లా సహకార అధికారి సి. హెచ్. మనోజ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతో కామన్ సర్వీస్ సెంటర్ల (సి.ఎస్.సి) ఏర్పాటుపై ఒక రోజు శిక్షణను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో కామన్ సర్వీస్ సెంటర్లు (సి.ఎస్.సి) ఏర్పాట్లు జగిత్యాల జిల్లా అగ్రస్థానంలో ఉందన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా జిల్లాలోని ప్యాక్స్ కు సమకూరే ఆదాయం రాష్ట్రంలోనే అత్యధికంగా ఉందన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా సేవా రంగంలో గల అవకాశాలను కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు అందిపుచ్చుకోవాలన్నారు. జిల్లాలో అన్ని ప్యాక్స్ ద్వారా కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వహణకు శిక్షణ నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని శిక్షణలు, వర్క్ షాపులను నిర్వహించి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను స్వయం సిద్ధ సంఘాలుగా తీర్చి దిద్దుతామన్నారు. కార్యక్రమంలో కాకతీయ సహకార శిక్షణా సంస్థ (కె.సి.టి.సి) వరంగల్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి కార్యాలయం సిబ్బంది, జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## టి ఏస్ యు టి ఎఫ్ కోరట్ల మండల కమిటీ ఎన్నిక

**సూర్య కోరుట్ల రూరల్**




మండల టి ఏస్ యు టి ఎఫ్ మండల కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా శ్యామకూర శ్రీనివాస్, మాసం చిరంజీవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలుచేయాలన్నారు.317 బాధితులకు సత్వర న్యాయం చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య ఇబ్రహీంపట్నం**



ప్రతిమ హాస్పిటల్, ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిమ్మపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. బుధవారం గ్రామంలోని వేంకటేశ్వర కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిమ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. నియోజకవర్గంలో మరిన్ని వైద్య సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు. శిబిరంలో 456 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అత్యవసరంగా వైద్యం అవసరం ఉన్న 53 మందిని తదుపరి పరీక్షల నిమిత్తం ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి నేరెళ్ళ హేమలత దేవేందర్, ప్రతిమ వైద్య బృందం, ఫౌండేషన్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా తనిఖీ చేసిన మహిళా కమిషన్ సభ్యురాలు

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు కటారి రేవతి రావు జగిత్యాల రూరల్ మండలంలోని లక్ష్మీపూర్లో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో, కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్, కోరుట్ల లో బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట లక్ష్మీపూర్ లో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్ని సందర్శించి అక్కడ ఉన్న హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. మూడు రోజులకు ఒకసారి కూరగాయలు తీసుకోమని సూచించారు. హాస్టల్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో సంభాషించారు. అనంతరం కోరుట్లలో ఉన్న వెటర్నరీ కాలేజ్ హాస్టల్ని కూడా సందర్శించడం జరిగింది. వారి హాస్టల్లో ఉన్న సదుపాయాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెటర్నరీ స్టూడెంట్స్ తో మాట్లాడారు.వెటర్నరీ కాలేజ్ హాస్టల్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జగిత్యాలలో కలెక్టర్ బి సత్య ప్రసాద్ ను కలిసి సందర్శనలో గుర్తించిన అంశాలపై చర్చించారు. వారి వెంట జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్. బోనగిరి నరేష్, జగిత్యాల సిడిపిఓ మమత, సూపర్వైజర్ పవిత్ర ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి

**సూర్య, రాయికల్**




రాయికల్ మండలంలోని కొత్తపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన జి.మణికంఠ జిల్లాస్థాయిలో నిర్వహించిన తెలంగాణ మ్యాస్ ఫోరం జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో మూడవ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. కాగ విద్యార్థి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, గణిత ఉపాధ్యాయులు బాపురావు, ఉపాధ్యాయ బృందం, గ్రామ నాయకులు తదితరులు అభినందించారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
గురువారం 12 డిసెంబర్ 2024




# సింగరేణిలో ఉద్యోగులకు రక్షణే ప్రధమంగా గుర్తుంచుకోవాలి

## - 55 వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు - జీఎంలు హుస్సేన్, వెంకటయ్య, గుప్తా

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణిలో ఉద్యోగులకు రక్షణే ప్రధమంగా గుర్తుంచుకోని పనిచేయాలని కార్పొరేట్ హెచ్. ఆర్డీ జీఎం, కమిటీ కన్వీనర్ హబీబ్ హుస్సేన్, ఆర్జీ.2 ఏరియా జీఎం బండి.వెంకటయ్య, రామ గుండం రీజియన్ సేఫ్టీ జీఎం కే.హెచ్.ఎన్ గుప్తా అన్నారు. ఆర్జీ-2 ఏరియా వకీల్ పల్లి గని నందు సింగరేణి స్థాయి 55 వ రక్షణ పక్షోత్సవాలను వారు ఘనంగా ప్రారంభించారు. రక్షణ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించి రక్షణ పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగింది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇట్టి రక్షణ పక్షోత్సవాలు సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 09 నుండి 25 వరకు నిర్వహించబడతాయన్నారు. ఈ రక్షణ వారోత్సవాలను ప్రతి సంవత్సరము మనం మర్చిపోకుండా గుర్తుచేయుటకు ఒక సమీక్షా లాంటిదని, ప్రతి



ఒక్కరు రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రతి పనిలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని, రక్షణపై అవగాహనతో పనులు చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయటం జరిగింది. సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి రక్షణ మెరుగు పరుచుటకు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో గనిలో రక్షణ మెరుగుపరచుటకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు ఏజీఎం ఎం.కనకయ్య, ఎస్ఈ బి చంద్రశేఖర్, సర్వే అధికారి బి. దేశాయ్, ఎస్ఎస్ఓ రెహమత్ అలీ, టి సత్యనారాయణ, కే అమర్నాథ్,డాక్టర్ కే. పద్మ,కే కమలాధర్, బి చంద్రమౌళి, బి రవీందర్ ఎస్ సాయి చరణ్, వకీల్ పల్లి ప్రాజెక్టు అధికారి ఏ నెహ్రూ, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఎస్ఓ టు జీఎం ఏ.రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, గని మేనేజర్ రవి కిరణ్, గని రక్షణాధికారి రామ్ కుమార్, డివైపిఎం శ్యాంప్రసాద్ ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, వకీల్ పల్లి గని ఉద్యోగులు ఇతర అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి నిర్ణయాలతో సత్ఫలితాలు

## -సింగరేణి ఆర్జీ-1 జీఎం డి. లలిత్ కుమార్

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల్లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు సంబంధించిన అంశాల్లో సమిష్టి నిర్ణయాలతో ముందుకు వెళ్లడం ద్వారా సత్ఫలితాలను పొందడం జరుగుతుందని రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి జిడికె-2, 2ఏ ఇంక్లయిన్ నందు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం జరిగింది. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం బుధవారం మొదటి, రెండవ బదిలీలలో అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేస్తూ



ఉత్పత్తి, ఉత్పాదకతా పెంచుకోవడం కొరకు వివిధ సెక్షన్లకు సంబంధించిన వారు ఒక సమిష్టిగా ఏర్పడి సమాలోచనలు చేసి ఒక నిర్ణయానికి వచ్చి వాటిని అమలు చేసి వారి సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇలా చేయడం ద్వారా సంస్థపై అంకితభావం, సమిష్టి కృషి వలన ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. మల్టీ డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి బొగ్గు గనులు, వాటి పని తీరు గురించి వివరించారు. ఉత్పత్తి ఉత్పాదకత, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తరలింపు, నెలల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించేందుకు తీసుకోవలసిన ప్రణాళికలపై వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం రామగుండం ఏరియా-1 కు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధనకు తీసుకోవలసిన చర్యలపై జీఎం సుదీర్ఘంగా వివరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ ఆరెల్లి పోషం, ఎస్ఓటు జీఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ డి.వి.రావు, ఐఈడి ఎజియం ఆంజనేయులు, డీజీఎం పర్సనల్ కిరణ్ బాబు, ఇతర అధికారులు రమేష్ బాబు, అల్లావుద్దీన్, వెంకటేశ్వర్లు, శంకర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాత క్యాతం లక్ష్మి సంస్మరణ సభ

**సూర్య, ఓదెల**

ఓదెల గ్రామానికి చెందిన క్యాతం లక్ష్మి ఇటీవల మృతి చెందడంతో ఆమె నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేకరించగా



బుధవారం రోజు వారి నివాసంలో సంస్మరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, సలహాదారు నూక రమేష్, ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మాచారి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు సత్యనారాయణ, రవీందర్, కూతురు పద్మ మల్లయ్య లకు జ్ఞాపిక అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కుమారుడు సత్యనారాయణ మాట్లాడుతూ ఫౌండేషన్ స్థాపించిన నాటి నుంచి నా వంతు సహకారం అందించడంతో పాటు మా తల్లి నేత్రాలను దానం చేయడం మా కుటుంబానికి ఎంత తృప్తిని కలిగించిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ ఎంపిటిసి చిన్నస్వామి, క్యాతం మల్లేశం, మెరుగు సారంగం, వెంకటేశ్వర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు, నవీన్, ప్రసాద్, వినోద్, బూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఘనంగా గీతా జయంతి వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**

గీత జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వేణు గోపాల స్వామి వారి ఆలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భగవద్గీత



గ్రంథాలకు పూజలు చేసి గీత పారాయణాన్ని మహిళలంతా కలిసి సామూహికంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా భగవద్గీతను పారాయణం చేయవచ్చని ఇది మతాలకు కులాలకు అతీతంగా ఉంటూ మానవుల జీవన విధానాన్ని సక్రమ మార్గాన్ని జీవిత ఔన్నత్యాన్ని చాటి చెపుతుందని వికాస తరంగిణి సుల్తానాబాద్ శాఖ అధ్యక్షులు సాదుల సుగుణాకర్ మహిళా ప్రతినిధులు పల్లా సదాలక్ష్మి, రాజమణి, కొమురవెల్లి లత, నగునూరి లక్ష్మి, ఐతు మానస తదితరులు అన్నారు. భగవద్గీత నిత్య పారాయణం చేసే ఒక మంచి గ్రంథమని సూచించారు. అనంతరం భక్తులకు పండ్ల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదిల్లా రమేష్, ఎస్ఎంసి వనజ,పల్లా లలిత,,లెక్కల పల్లవి, యాంశాని రమాదేవి, వసుధ, ధనలక్ష్మి, వసంత, సంతోషిని, విజయ, కాసం లిఖిత సౌమ్య ప్రసాద్, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్ బొమ్మలు మారలే

## - సబ్ రిజిస్ట్రేషన్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పాలన పూర్తి అయింది. గత కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం విజయోత్సవాల కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించారు. పెద్దపల్లి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో టి యాప్ పోలియో ద్వారా రుసుము చెల్లించి సబ్ రిజిస్ట్రార్ మరియు జిల్లా రిజిస్ట్రర్ కార్యాలయము నందు పొందు సేవల వివరాల ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. కానీ గత సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్లు బొమ్మలు అలాగే ఉంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత మంత్రి ఫోటోలు వేయకపోవడం, గత ఫోటోలు తొలగించకపోవడంపై కార్యాలయం కి వచ్చే ప్రజలు చూసి అధికారుల తీరుపై ఇంకా సీఎంలు వాళ్లేనా అని చర్చించుకుంటున్నారు. ఏడాది గడిచిన ఈ ఫ్లెక్సీలలో ఫోటోలను మార్పు చేయకపోవడంపై అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.

# మండల స్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభం

**సూర్య ఓదెల**

మండల స్థాయి సీఎం కప్ పోటీల్లో భాగంగా స్థానిక ఎంపీడీవో తిరుపతి ఆధ్వర్యంలో పోత్కపల్లి హైస్కూల్లో క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య



అతిథిగ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలలో మంచి ప్రదర్శన కనబరిచి పెద్దపల్లిలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు. సింగిల్ విండో చైర్మన్ సుమన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపోటములు ముఖ్యం కాదు పాల్గొనడం ముఖ్యమని మంచి క్రీడా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని క్రీడాకారులను ఉద్దేశించి చెప్పారు. కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం భద్రయ్య, పిడి హరికృష్ణ, రాజేందర్ రెడ్డి, విష్ణు, సదానందం, కుమారస్వామి, స్థానిక పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గురుకులాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలి

**సూర్య మంథని**

విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని గురుకుల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం తెలంగాణ



సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలుర)లో ప్రిన్సిపల్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనాథ్ మాట్లాడుతూ గురుకులాలను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గురుకులాల వల్ల విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత స్థితిలో ఉన్నారని గుర్తు చేశారు. కష్టపడే తత్వం అలవర్చుకొని విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకెళ్లాలని ఆయన సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని ప్రతి సౌకర్యాన్ని అందజేస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉల్లాసంగా ఉత్సాహంగా సీఎం కప్ పోటీలు ప్రారంభం

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సీఎం కప్ పోటీలు సెంటినరీ కాలనీ జెఎన్టీయూ కళాశాలలో బుధవారం ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగాయి. స్థానిక ఎంపీడీఓ బద్రి శైలజ రాణి, తహసీల్దార్ బొర్కారి రామచంద్ర రావు, ఎస్సై పెట్టెం



చంద్రకుమార్, ఎంఈఓ ఎనగందుల కొమురయ్య, జెఎన్టీయూ కళాశాల సూపరెంట్ గోపాల్ రెడ్డి ఎంపీఓ దేవరకొండ ఉమేష్ లు ఈ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ ఇల్లటం.ప్రదీప్, ఏఎస్ఐ కొత్త వినోద్,కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సింగిల్ కృష్ణారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కే సతీష్, వి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వహించాలి

## - ఆర్జీ-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకర రావు

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో విధులు నిర్వహించాలని ఆర్జీ-3 ఏరియా జీఎం నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 & ఏ.పీ.ఏ ఏరియా జీఎం కార్యాలయ ఉద్యోగులకు బుధవారం మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించి సంస్థ స్థితిగతులతో పాటు, ఏరియా ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి, ఉద్యోగులకోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులందరికీ దిశా నిర్దేశం చేశారు. ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో పని చేసి, పని గంటలను వృధా చేయకుండా విధులు నిర్వహించాలని అన్నారు. జీఎం కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగులకు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతకు ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినా పరోక్షంగా సంబంధం ఉంటుందని, గనుల కార్యకలాపాలకు సంబంధించి దిశా నిర్దేశం ఈ కార్యాలయంలోని వివిధ విభాగాల ద్వారా జరుగుతుందని, కావున హోదాకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. భవిష్యత్తులో కంపెనీ లక్ష్యాలకు సంబంధించిన కార్యచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. తదుపరి సంస్థ అభివృద్ధికి సంబంధించి హాజరైన ఉద్యోగుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.ఆర్.సీ రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ఎస్వోటుజియం గుంజప డుగు.రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పోకూరి శ్రీనివాసులు, ఐఈడి డీజీఎం కాలేపు చంద్ర శేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, విభాగాధి పతులు రాజేంద్ర కుమార్, పి.రాజారెడ్డి, బి.వి.సత్యనారాయణ, నాగేశ్వరరావు, కనవేన.ఐలయ్య, రాజేశ్వరి, గుర్రం శ్రీహరి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపర్చిన వ్యక్తి పై చర్యలు చేపట్టాలి

**- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం, పిర్యాదు**

**సూర్య, ఇల్లంతకుంట**





కీసరలో జరిగిన అంబేద్కర్ విగ్రహంపై అవమానపర్చిన వ్యక్తిపై ఇల్లంతకుంట మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద రాజు,అంబెడ్కర్ సంఘాల అధ్యక్షులు తడకపల్లి భూమయ్య, సీనియర్ నాయకులు గన్నేరపు మల్లయ్య, పసుల వెంకటి లఆధ్వర్యంలోఇల్లంతకుంటలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు, అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి క్షేరాబిషేకం చేసి పూల మాలలు వేశారు.నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ అని ఆవేదన వ్యక్తపరిచారు.ఆ వ్యక్తి పై కేసు నమోదు చేసిశిక్షించాలని, లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు వెనకాడ బోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తడకపల్లి భూమయ్య,మండల అధ్యక్షులు మందరాజు.ఏమ్మార్పీఏస్ మండల ఉపాధ్యక్షులు పట్నం మహేందర్, కడగండ్ల నరేష్, బొడ్డు వెంకటేశం,సీనియర్ నాయకులు మంద రాములు, రాగటి దేవదాస్, దమ్మని లక్ష్మణ్,బదుగు లింగం,గుండేటి రాజు, సావనపల్లి రాకేష్, బెజ్జెంకి శ్రీనివాస్,నాంపల్లి, అంబేద్కర్ సంఘాల ఏమ్మార్పీఏస్ నాయకులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ పై అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్రంలో జరుగుతున్న వరుస ఫుడ్ పాయిజన్ సంఘటనలను నిరసిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రికి అంబేద్కర్ కలలోకి వచ్చి కనువిప్పు కలిగేలా చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్న విద్యాశాఖకు, గురుకుల సంక్షేమ శాఖకు మంత్రి లేరని రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో,వసతి గృహాల్లో 12 నెలల కాలంలో 50కి పైగా విద్యార్థులు మరణించారని, 700 పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వలన అస్వస్థతకు గురయ్యారనీ తెలిపారు. రోజు రోజుకి రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి చీమ కుట్టినట్టు లేకపోవడం దురదృష్టకరమని ఇంకెంత మంది విద్యార్థుల ప్రాణాలు బలి తీసుకుంటారోనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కళ్ళు తెరిచి ఇలాంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థులతో కలిసి రానున్న రోజుల్లో ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మట్టే శ్రీనివాస్ నాయకులు ముగ్ధం అనిల్ గౌడ్, నవీన్, సంపత్, రాహుల్, అజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**- ఎస్ఐ ఎల్. శ్రీకాంత్**

**సూర్య గంభీరావుపేట**



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కల్పిస్తున్నట్లు ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్ తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాలతో జిల్లాలోని ఔత్సాహిక నిరుద్యోగ యువకులకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత భోజనం, వసతితో మూడు నెలల పాటుగా సీసీటీవీ ఇన్స్టాలైజేషన్ లో భాగంగా సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై ఉచిత శిక్షణ ఇచ్చి నైపుణ్యాలు పెంపొందించి హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బుధవారం ఒక ప్రకటన జారీ చేశారని మండల యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువకులకు 10th సర్టిఫికేట్ తో సంబంధిత పోలీస్ స్టేషన్లో ఈ నెల 12 నుండి 15తారీకు సాయంత్రం లోగా పేర్లు నమోదు చేసుకోవాలని నిరుద్యోగ యువత ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై తెలిపారు.

## సీఎం కప్ క్రీడాకారులకు బహుమతులు అందజేత

**- ఎంపీడీవో జయశీల**

**సూర్య, వీణవంక**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడలు మండల స్థాయి పోటీల్లో నర్సింగాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా నిర్వహించారు. బుధవారం రోజు కబడ్డీ, కోకో, వాలీబాల్ అథ్లెటిక్స్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మండల ఎంపీడీవో భీమ జయశిల, ఎంఈఓ శ్రావణ్ కుమార్, కార్యదర్శి శేఖర్, పి టి లు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తిలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. పశువులకు గర్భకోశవ్యాధులకు, పశువుల్లో సాధారణంగా వచ్చే వ్యాధులకు చికిత్స అందించి మందులు అందజేశారు. పశువుల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు పశువైద్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డెయిరీ అగ్రహారం మేనేజర్ రవీందర్, జేడీ ప్రేమ్ కుమార్, కనగర్తి డెయిరీ చైర్మన్ జిల్లెల్ల లక్ష్మారెడ్డి, సూపర్ వైజర్ రాములు, సాగర్, మహేశ్, శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి అండెం రాజిరెడ్డి, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## వక్తృత్వ పోటీలలో ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులకు బహుమతులు

**సూర్య జగిత్యాల**



వక్తృత్వ పోటీలలో ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించినట్టు కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ తెలిపారు. జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, మైసూర్ భారతీయ భాషా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మహాకవి భారతియార్ 101 వ జయంతి డిసెంబర్ 11 సందర్భంగా ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం నిర్వహించిన భారతీయ భాష ఉత్సవంలో భాగంగా 5న కళాశాలలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో బిఎస్సి మూడవ సంవత్సరం చదువుతున్న జ్యోతి లక్ష్మి కి రూ 5000 ప్రథమ బహుమతి, మూడవ సంవత్సరం చదువుతున్న అంజలీ కి ద్వితీయ బహుమతి రూ. 3000, తృతీయ బహుమతి బిఎస్సి రెండవ సంవత్సరం చదువుతున్న ఆయేషా కు రూ.2000 రూపాయల నగదు బహుమతిని గెలుచుకున్నట్లు ఉమెన్స్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. వీరికి ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం, భారతీయ భాషా సంస్థ నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లను11 న అందించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్గా తెలుగు సహాయాచార్యులు జి శ్రీలత వ్యవహరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కె.రామకృష్ణ, చంద్రయ్య, ప్రమోద్ కుమార్, రహీం, వరప్రసాద్, వాసవి, అధ్యాపకులు తదితరులు విద్యార్థులను అభినందించారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో ఘనంగా గీతా జయంతి వేడుకలు

**సూర్య-కోరుట్ల**



పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో బుధవారం గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బట్టు హరికృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గీత జయంతి యొక్క విశిష్టతను ప్రత్యేకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. భగవద్గీత పుట్టినరోజు పురస్కరించుకొని శ్రీకృష్ణుడు అర్జునునికి హితోపదేశం ఏ విధంగా చేశాడు. కర్మానుసారం బందుపరివార బంధాలను కర్మలో భాగంగా ఏ విధంగా ముందుకు వెళ్లాలి ధర్మానికి అధర్మానికి ఉన్న తేడాను వివరించడం జరిగింది. విద్యార్థులకు భగవద్గీత పైన మక్కువ ఏర్పడేలా కచ్చితంగా శ్లోకాలు నేర్చుకోవడం చేయవలసి ఉంటుందని శ్లోకాలు నేర్చుకోవడం వలన భవిష్యత్తులో అన్ని భాషల పైన పట్టును సంపాదించి అనర్గళంగా మాట్లాడే శక్తిని పొందవచ్చని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, పాఠశాల కోశాధికారి కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంలోని వేముల కుర్తి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి రామచందర్ బుధవారం మొక్కజొన్న పంటను పరిశీలించా రు. కోరుట్ల డివిజన్లో 28 వేల 460 ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు అయిందని ప్రస్తుతము షాకీయ దశలో పంట ఉందని ఈ దశలో కత్తెర పురుగు ఆశిస్తున్నందున దీని నివారణకు ఇతర పురుగు గుర్తించినట్లయితే వారం నుండి పది రోజుల లోపు పురుగు ఉనికిని గుర్తించి లింగాకార బుట్టలను ఎకరానికి 8 నుండి 10 బుట్టలను ఏర్పర చుకొని పురుగు ఉధృతికి ఇమామెట్టిన్. బెంజోయేట్ 0.4 గ్రాముల ఒక లీటరు నీటికి, వేప నూనె 5 ml లేదా క్లోరాంత్రిని ప్రోల్ ఏటీఎం ఎల్ ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలి మొగిలి పడేవిధంగా పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రవళి రైతులు పట్నం లక్ష్మణ్ ఎడపల్లి గంగు ఏ డపెల్లి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

## - ఉపాధ్యాయ సంఘ నాయకుల డిమాండ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్, ఎస్జిటీయు వ్యవస్థాపక అధ్యక్షులు మధుసూదన్ రావు, రాష్ట్ర అధ్యక్షుడు కరివేద మహిపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు విజేందర్ రెడ్డి, పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు జైపాల్ రెడ్డి, టీటీయూ జిల్లా అధ్యక్షులు ఆదర్శన్ రెడ్డి, ఆంజనేయులు, తెలంగాణ సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నెల్లి సంపత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏకశిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మెకు వారు సంఘీభావం తెలిపారు. తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు గుండ రాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి మహేష్, బి. శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, నీరజ, రవి చందర్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకన్య, బి. రమేష్, మీనాక్షి, తిరుమల, శ్రీనివాస్, భరత్, శ్రీనివాస్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# బొమ్మ వెంకన్న చేసిన సేవలు మరువరానివి

## - తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మున్నూరు కాపు ముద్దుబిడ్డ, మాజీ శాసనసభ సభ్యులు స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ జయంతి సందర్భంగా బొమ్మకల్ లోని మున్నూరు కాపు వసతి గృహంలో స్వర్గీయ బొమ్మ వెంకటేశ్వర్ విగ్రహానికి తెలంగాణ మున్నూరు కాపు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ పుల మాల వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులను ఒక తాటిపైకి తీసుకువచ్చిన ఘనత బొమ్మ వెంకన్నకి దక్కుతుందని, మున్నూరు కాపులు అందరూ రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు బొమ్మ వెంకన్న సేవలు మరువరావని అన్నారు. వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు. మున్నూరు కాపుల పేదల పెన్నిధి బొమ్మ వెంకన్న అని ప్రజా ప్రతినిధిగా ఎన్నో సంవత్సరాలు రాజకీయ జీవితంలో ప్రజల మన్నలు పొందారని ప్రజా శ్రేయస్సు కొరకు పాటుపడిన మహా నాయకుడు బొమ్మ వెంకన్నని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి వసతి గృహం ట్రస్టు చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొమ్మ రాధాకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కర్ర రాజశేఖర్, కాపువాడ సంఘం అధ్యక్షులు బొమ్మ రాతి రామచంద్రం మంకమ్మ తోట అధ్యక్షులు ముప్పిడి సునీల్, జిల్లా మున్నూరు కాపు సంఘం సమన్వయకర్త సత్తినేని శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం నాయకులు కర్ర సూర్య శేఖర్, కళ్యాడపు ఆగయ్య, విద్యార్థి వసతి గృహం ఇంచార్జ్ ముప్పిడి బాల కృష్ణ, మునిపల్లి పనిత అను రాజ్ కుమార్, దీపక్ ప్రశాంత్, కోల సంపత్ రెడ్డి, బొల్లం లింగమూర్తి, పసుల్ల మైపాల్, కుల బాంధవులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాలలో అంగరంగ వైభవంగ గీతా జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిది**



నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో గీతాజయంతి పురస్కరించుకొని గీతాజయంతి వేడుకలు నయనానందకరంగా, వీనుల విందుగా జరిగాయి. ఇట్టి వేడుకలను పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు చేసిన కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగ భగవద్గీతలోని శ్లోకాలను విద్యార్థులు ఆలపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, అదేవిధంగా భూలోకంలోకి భగవద్గీత ఆగమనం గురించి, మానవ సమాజం పై భగవద్గీత యొక్క ప్రభావం, ఏ ఏ దేశాలు భగవద్గీతను పాఠశాలల్లో పఠిస్థారు విద్యార్థిని విద్యార్థులు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ నైతిక విలువలు పతనమౌతున్న నేటి సమాజంలో భగవద్గీత యొక్క సారాన్ని, అందులోని నైతిక విలువలను చెప్పిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భరత ఖండంపై జన్మించినందుకు మనమదరం ధన్యులము ఇట్టి జన్మ సార్ధకత చేసుకునేలా మహిమాన్వితమైన ఈ పవిత్ర గ్రంథాన్ని మన అందరి ఇళ్ళలో ఉండేలా మనమే ఒక నియమం ఏర్పరచుకొని రోజుకో పద్యం చొప్పున పఠించి అందులోని జ్ఞానాన్ని సంపాదించి, పది మందికి నైతిక విలువలను వివరిస్తూ ముందుకు సాగిపోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను అభినందించారు. పోషకులకు శ్రేయోభిలాషులకు గీతాజయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, హనుమం తరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వ ప్రగతి పాఠశాలను తిరిగి కొనసాగించాలి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని విశ్వప్రగతి విద్యాలయాన్ని తిరిగి కొనసాగించాలని, విద్యా సంవత్సరం పూర్తయ్యే వరకు గడువు ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. పట్టణంలోని మండల విద్యాధికారి కార్యాలయం ఎదురుగా విద్యార్థులతో సహా తల్లిదండ్రులు బుధవారం ఆందోళనకు దిగారు. పాఠశాలను కొనసాగించాలని, విద్యార్థుల భవిష్యత్ ను నాశనం చేయవద్దని నినాదాలు చేశారు. అనంతరం మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేసి, సమస్యను వెంటనే పరిష్కారమయ్యేలా చూడాలని విద్యార్థులు సైతం పట్టుబట్టారు. ఉన్నతాధికారులకు సమస్యను తెలియజేస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థుల తల్లిదండ్రులు శాంతించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యా సంవత్సరం మధ్యలో పిల్లలను వేరొక పాఠశాలలో చేర్పించడం వలన మానసికంగా ఇబ్బంది పడతారని తెలిపారు. స్కూల్ యూనిఫామ్, ఫీజులు పూర్తిగా కట్టిన వారు సైతం ఉన్నారని అన్నారు. అక్కడి పాఠశాల వాతావరణ పరిస్థితులకు, కొత్త ఉపాధ్యాయులతో విద్యార్థులు అలవాటు పడేందుకు సమయం పడుతుందని అన్నారు. అలాగే సిలబస్ లో మార్పుల వల్ల విద్యలో వెనుకబడిపోతారన్నారు. ఇటువంటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని విద్యా సంవత్సరం ముగిసే వరకు పాఠశాలను కొనసాగించాలని అధికారులను కోరారు. అధికారులు పట్టించుకోకపోతే ఆందోళనను తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు.

## శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో ఉచిత కంటి పరీక్షలు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రం లోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో గత రెండు రోజులుగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలిపారు. ఈ కంటి పరీక్ష శిబిరం కరీంనగర్ లోని శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి అనుబంధంతో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కంటి పరీక్షల శిబిరంలో మొత్తం 450 మంది కంటి పరీక్షలు చేయించుకున్నట్టు కళాశాల డైరెక్టర్ కే నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామ నర్సింహారెడ్డి, ఆస్పత్రి సిబ్బంది, హర్షవర్ధన్‌తో పాటు కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ లో సెయింట్ జార్జ్ సిబిఎస్ఈ విద్యార్థులు

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (CBSE) నుండి ఏడుగురు విద్యార్థులు డిసెంబర్ 7 తేదీ నుండి 9వ తేదీ వరకు గోవాలో యూత్ అండ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ వారు నిర్వహించినటువంటి ఓపెన్ నేషనల్ ఛాంపియన్షిప్‌లో పాల్గొని మొదటి బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులు బహు చక్కగా ఆడి ఫైనల్ ఛాంపియన్షిప్ గెలవడం పైన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మరియు వీళ్ళకి ట్రైనింగ్ ఇచ్చినటువంటి సాయినాథ్‌ని అభినందించారు.

## యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఘన్ముకుల మోడల్ స్కూల్‌లో అబ్కారి శాఖ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్కారి ఎస్ఐ సౌమ్య మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచాన్ని, సమాజాన్ని పట్టి పీడిస్తున్న అంశం మత్తు పదార్థాల వినియోగం అని అన్నారు. అందువలన విద్యార్థులు మత్తు పదార్థాలకి బానిసలు కాకుండా యువత బంగారు భవి ష్యత్తును కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### టిటిడి బోర్డు మెంబర్ నర్సిరెడ్డిని

## కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**



తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు (టిటిడి బోర్డు మెంబర్) నన్నూరి నర్సిరెడ్డిని బుధవారం హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ హైదరా బాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. పార్టీలకు అతీతంగా అందరితో కలిసి మెలిసి ఉండే మంచి మనసున్న వ్యక్తి నర్సిరెడ్డి అని, తిరుమల శ్రీవారి ఆశీస్సులతో వారు చేప ట్టిన పదవికి పూర్తి న్యాయం చేయాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి చంద్రశేఖర్, అల్లెపు విజయ్, ఆకునూరి అజిత్, కమటం సందీప్ తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల సంఘం నాయకునికి సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు నేపథ్యంలో కరీంనగర్ విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ కరీంనగర్ జిల్లా టీఎనీజవో అధ్యక్ష కార్యదర్శి దారం శ్రీనివాస్ రెడ్డి, సంగెం లక్ష్మణ్ రావులు మర్యాదపూర్వకంగా కల్సి శాలువతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల చంద్రశేఖర్, ఒంటెల రవీందర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, నాగరాజు, టీజీవో నాయకులు కిరణ్ హస్గర్, శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ రంజిత్ పై దాడి సరికాదు

**సూర్య, హుజురాబాద్**

టీవి 9 జర్నలిస్ట్ రంజిత్ పై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయటం సరికాదని ఆమ్ ఆద్మీ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ పూర్ణ చందర్ గౌడ్ తీవ్రంగా ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ సినీ ఇండస్ట్రీలో పెద్ద మనిషిల చలామణి అవుతున్న మోహన్ బాబు విచక్షణ కోల్పోయి జర్నలిస్ట్‌ల పైన దాడి చేయటం ఈ సమాజం తల దించుకునే చర్య అని, డబ్బు, అహంకారంతో ఒక అయ్యప్ప దీక్షలో ఉన్న జర్నలిస్ట్‌పై దాడి చేయటం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. దీని పైన సినీ పరిశ్రమ, మా అసోసియేషన్ స్పందించకుంటే ఆమ్ ఆద్మీ పార్టీ తరపున తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుందని హెచ్చరించారు.

## జ్ఞాన సరస్వతి ఆలయానికి విరాళం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా అన్న దానం, హోమం తదితర కార్యక్రమాలకు ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ, ఢిల్లీ జూనియర్ కాలేజీ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి 35 వేల రూపాయలు విరాళం అందచేశారు. అలాగే చొప్పదండి కి చెందిన వ్యాపార వేత్త డోలి రాజయ్య అన్న ప్రసాదాలకు 10 వేల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సింహాచలం జగన్ మోహన్ స్వామి పాల్గొన్నారు.

# యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**- కుటుంబాలకు అండగా నిలవాలి - 3200 మంది హాజరు, 1107 నియామక పత్రాలు అందజేత**

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వృత్తి నైపుణ్యం (స్కిల్ డెవలప్‌మెంట్) పెంచుకుని స్వయం ఉపాధివైపు యువతను తీసుకువెళ్లాలన్న లక్ష్యంతోనే జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో THREDZ IT గ్రూమింగ్ ఎక్సలెన్స్ సహకారంతో జిల్లా కేంద్రంలోని AR ఫంక్షన్ హాల్లో నిరుద్యోగ యువతకై నిర్వహించిన మెగా జాబ్‌మేళాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఉదయం 11 గంటల నుండి ప్రారంభమైన ఈ మెగా జాబ్‌మేళాకు ముందుగా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న 3200 మ0ది యువత పెద్ద సంఖ్యలో ఈ మేళాకు తరలి వచ్చారు. 58 వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్‌లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు ఎంపిక చేసిన 1107 మందికి నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ యువత తలుచుకుంటే సాధించాలేనిదంటూ లేదు అన్నారు. యువతీ యువకులు తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగాలు చేసుకొని కుటుంబానికి అండగా నిలబడాలని సూచించారు. చదువు అనేది ఉద్యోగానికి, పేదరికం అడ్డురాదని పేర్కొన్నారు. అత్యున్నత స్థాయిలో ఉన్న ఎంతో మంది వ్యక్తులు పేదరికాన్ని జయించిన వారే అన్నారు. మనకు నచ్చిన వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో ఉద్యోగాలు చేయడం చాలా ఉత్తమమని అన్నారు. జీతం ఎంత వస్తుంది అనే అంశం పైన డిసిషన్ ఉండకూడదని మనకు నచ్చినా, వృత్తి నైపుణ్యం ఉన్నా రంగాల్లో మాత్రమే ఎంపిక చేసుకోవాలని అన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత మిగతావన్నీ వాటంతట అవే మన దగ్గరకు వస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగం చేయాలనే తాపత్రయం ఉంటుంది కానీ ఏ ఉద్యోగం చేయాలని ఎవరు నమ్మాలో తెలియక చాలామంది మోసపోతుంటారు అని ఎవరైనా డబ్బులకు గవర్నమెంట్ ఉద్యోగాలు ఇస్తామని చెప్పితే నమ్మవద్దని తెలిపారు. నిరుద్యోగ యువత గల్ఫ్ దేశాలకు వెళ్లాలి అనుకున్నప్పుడు సంబంధిత ఏజెంట్ ద్వారా ఆ యొక్క ఉద్యోగం గురించి పూర్తి సమాచారం తెలుసుకున్న తరువాతనే ఏజెంటుకు డబ్బులు ఇవ్వాలని, ఆ ఏజెంటు ప్రభుత్వం నుండి ఆమోదం పొందిన వ్యక్తి అవునా కాదా అని తెలుసుకోవాలని అన్నారు. జాబ్ మేళాను విజయవంతం చేయడంలో కృషి చేసిన డిఎస్పీలు ఆయా సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎస్సైను ఎస్పీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీమ్ రావు, డిఎస్పీ లు రఘుచందర్, సి.ఐ లు రాంనరసింహారెడ్డి, వేణుగోపాల్, రవి, కృష్ణారెడ్డి,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, రామకృష్ణ, వేణు, ఎస్. ఐలు, వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# సింగరేణి యాజమాన్యం క్రీడలకు పెద్దపీట వేస్తుంది

**- కోల్ ఇండియాలో మంచి పేరు తేవాలి - జీఎం నరేంద్ర సుధాకర్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలలో భాగంగా బుధవారం సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాంగణం నందు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు సింగరేణి యాజమాన్యం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఆటల పోటీలలో గెలుపు,ఓటములు తాత్కాలికమని, కావున క్రీడాకారులు పట్టు వదలకుండా సాధన చేస్తే విజయం తప్పకుండా వరిస్తుందని అన్నారు. క్రీడాకారులు క్రమం తప్పకుండా సాధన చేస్తూ కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సంస్థకు మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ పోటీలను నిర్వహించడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విజయవంతం చేయడంలో కృషి చేసిన నిర్వాహకులందరికీ అభినందనలు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ పోటీల సందర్భంగా చాలా చక్కని వసతులు, ఏర్పాట్లు చేశారని అన్నారు. ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా నిర్వాహకులు ఈ పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ పోటీల్లో బెల్లంపల్లి-మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం -1 & 2, రామగుండం 3 -భూపాలపల్లి, మణుగూరు-ఇల్లందు, కార్పోరేట్-కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు 49 విభాగాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి(ఎమ్.ఆర్.సీ. రెడ్డి), ఎన్. శ్రీనివాసరావు, అధికారుల సంఘం అధ్యక్షుడు చిట్టి. వెంకటరమణ, ఎస్వోటుజీఎం గుంజపడు గు. రఘుపతి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు షబ్బిరుద్దీన్, గుర్రం శ్రీహరి, గౌరవ కార్యదర్శి వడ్లకొండ.సునీల్ ప్రసాద్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కే.వి. నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




# కస్తూరిబా విద్యార్థుల అస్వస్థత

**- వాతావరణ మార్పుల వల్లనే నిర్ధారించిన వైద్యాధికారులు**

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలంలోని కస్తూరిబా గాంధీ మహిళ విద్యాలయంలో బుధవారం ఆరుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం పూట బ్రేక్ఫాస్ట్ సమయంలో విద్యార్థులు అస్వస్థతకు గురికావడంతో కస్తూరిబా గాంధీ విద్యాల య సిబ్బంది విద్యార్థులను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిం చారు. పలువురు విద్యార్థులుకు మెరుగైన చికిత్స నిమిత్తం జగిత్యాల పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందిం చారు. విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్లనే అస్వ స్థకు గురయ్యారని ఆరోపణలు రావడంతో జగిత్యాల జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ ఉపవైద్యాధికారి శ్రీనివాస్‌తో కలిసి కస్తూరిబా గాంధీ మహిళా విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. వాతావరణంలోని మార్పుల వలన అనగా చలి తీవ్రత పెరగడంతో విద్యార్థుల్లో చేతులు చలికి వణికి తిమ్మిర్లు రావడంతో అస్వస్థతకు గురైనట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ పేర్కొన్నారు. అలాగే జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను, హాస్టల్ రూమ్ తనిఖీ చేసి సిబ్బందికి సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్రా రామచంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు కస్తూర్బా విద్యాల యాన్ని విద్యార్థులను పరామర్శించి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.














## తప్పులు దొర్లకుండా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయాలి

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**సూర్య - కథలాపూర్**



ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పగడ్బాందిగా నిర్వహిస్తూ ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సూచించారు. బుధవారం మండలంలోని సిరికొండ గ్రామాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన యాప్‌లో లబ్ధిదారుల వివరాలు నిర్ణీత గడువులోపు అప్లోడు చేసేలా చూడాలని అన్నారు. కాళి భూమి స్థలాలను పోటోలు తీసి వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను అటాచ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్ డి వో జితేందర్ రెడ్డి, ఎంపిడిఓ శంకర్, డి ఈ ఈ లు రాజేశ్వర్, చెన్నయ్య, ఎంపివొ రాజ శేఖర్, పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి తదితరులు ఉన్నారు.

## మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేయాలి

**- టీయూడబ్ల్యూజేహెచ్ - 143 అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్**

**సూర్య వేములవాడ**



సినీ నటుడు మోహన్ బాబు కుటుంబ తగాదాల కవరేజ్‌కు వెళ్లిన మీడియా ప్రతినిధిపై దాడిని టీయూడబ్ల్యూజేహెచ్- 143 అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ ఖండించారు. విచక్షణ మరచి, విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కవరేజ్ చేస్తున్న వివిధ టీవీ ఛానళ్ల ప్రతినిధులపై దాడికి దిగిన సినీ నటుడు మోహన్ బాబుపై కేసు నమోదు చేసి, తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## నేడు కొత్త పేట్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలంలోని కొత్త పేట్ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు చేపట్టనున్నట్లు ఆలయ ఈ.ఓ.విక్రం,అర్చకులు చెరుకు రాజేశ్వర శర్మ తెలిపారు.ఆలయ ఆవరణలో ఉదయం 10గంటలకు ధర్మ కర్తల,అధికారుల,గ్రామ నాయకుల సమక్షంలో హుండీ లెక్కింపు జరుగుతుందని వారు తెలిపారు.అలాగే రాయికల్ పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు ఈ.ఓ.తెలిపారు.

## ఈనెల 12న ఇసుక వేలం పాట

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ పోలీస్ స్టేషన్‌లో గల ఒక ట్రాక్టర్ ఇసుకను ఈ నెల12న వేలం వేయనున్నట్లు తహసిల్దార్ ముత్యాల వాసంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 12వ తేదీన గురువారం 11 గంటలకు పోలీస్ స్టేషన్ ఆవరణలో వేలం వేయడం జరుగుతుందని, ఆసక్తి గలవారు వారి యొక్క జీఎస్టీ లైసెన్స్‌తో హాజరుకావాలని పేర్కొన్నారు. అలాగే నిర్ణయించిన ప్రకారం 500 రూపా యలు ధరావత్తు కట్టుటకు సిద్ధపడి హాజరు కావాల్సి ఉంటుందని వెల్ల డించారు. ఈ వేలంలో పాల్గొనేవారు రిటర్న్ కాపి సమర్పించవలెను, వేలం దక్కని వారికి వేలం ముగిసిన అనంతరం చెల్లించిన పైకమును రసీదు తీసుకొని సొమ్ము తిరిగి ఇవ్వబడునని తెలిపారు.

## క్రీడలతో శారీరక ధారుఢ్యం పెంపొందుతుంది

**- ఎస్సై నరేందర్ రెడ్డి**

**సూర్య గంగాధర**



క్రిడలతో విద్యారులకు శారీరకంగా, దారుఢ్యం, మానసిక ఉల్లాసం కలుగు తుందని గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి అన్నారు. గంగాధర మండలం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న రెండొవ రోజు సీఎం కప్ క్రీడా పోటిలలో క్రీడాకారులతో మాట్లాడారు. రెండు రోజులుగా జరుగుతున్న క్రీడా పోటిలకు మంచి స్పందన వస్తుందని అన్నారు. వాలీబాల్ పోటీలలో మొదటి బహుమతి మధురనగర్ రెండొవ బహుమతి గర్శకుర్తి గ్రామాలు గెలుపొందగా కబడ్డీలో మొదటి బహుమతి కొండన్నపల్లి రెండొవ బహు మతి మధురనగర్. ఖో ఖోలో మొదటి బహుమతి కొండన్నపల్లి రెండొవ బహుమతి మధురనగర్ గెలుచుకున్నాయి. ఈకార్యక్రమంలో మండల విద్యా ధికారి ఏ.ప్రభాకర్ రావు హెడ్ మాస్టర్ రఘు పంచాయతీ సెక్రటరీ గంగా ధర లక్సమాన్ పీడీ లు,పి టి లు బాబు శ్రీనివాస్, హరికిషన్, రవీందర్, రాజబాబు,కృష్ణవేణి, నాగార్జున, దిలీప్, జాతీయ క్రీడాకారుడు లొకిని నరేష్, పాల్గొన్నారు.

# 49 అథ్లెటిక్స్ పోటీలు...300 మంది క్రీడాకారులు

## - అట్టహాసంగా ముగిసిన సింగరేణి కంపెనీ స్థాయి పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి అథ్లెటిక్స్, స్విమ్మింగ్, త్రో బాల్ కంపెనీ స్థాయి పోటీలు ముగిశాయి. ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో అట్టహాసంగా మంగళవారం ప్రారంభం కాగా, బుధవారంతో ముగిశాయి. కంపెనీ స్థాయి అథ్లెటిక్స్, స్విమ్మింగ్,ఉమెన్ త్రో బాల్ పోటీలు ఇక్కడ జరిగాయి. 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 1500 మీటర్ల పరుగు





పందెం, 4X400 మీటర్లు, 4X100మీటర్లు(4 గురు) రిలే రన్నింగ్,జావలిన్ త్రో, షాట్ పుట్, డిస్క్ త్రో, హేమర్ త్రో, 3000 మీటర్ల సైకిలింగ్ (మెన్), స్విమ్మింగ్ లో బట్టర్ ఫ్లై స్విమ్మింగ్, ఫ్రీ స్టై స్విమ్మింగ్, బ్యాక్ స్ట్రోక్ స్విమ్మింగ్, బ్రెస్ట్ స్ట్రోక్ స్విమ్మింగ్,ఉమెన్ త్రో బాల్, ఆర్చరీ (విలు విద్య), పోల్ వాల్ట్ జంప్, హై జంప్, ట్రిపుల్ జంప్ తదితర పోటీలు నిర్వ హించారు. ఈ పోటీలలో బెల్లంపల్లి& మందమర్రి, శ్రీరాంపూర్ ఒక జట్టు, ఆర్జీ-1&2, ఆర్జీ-3& భూపాలపల్లి జట్టు, మణుగూరు&ఇల్లందు ఒక జట్టు, కొత్తగూడెం & కార్పొరేట్ జట్లు నుంచి సుమారు 300 క్రీడాకారులు పాల్గొన్నారు. 49 రకాల క్రీడల పోటీలను నిర్వహించారు. సింగరేణి సంస్థలోని అన్ని ఏరియా నుండి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం క్రీడాకారులతో కళకళలాడింది. కాగా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూ.పీ.ఎస్.&జీ.ఏ) ప్రెసిడెంట్,ఆర్జీ-3 జీఎం నరేంద్ర.సుధాకర్ రావు, వైస్ ప్రెసిడెంట్,ఎస్ఓటు జీ.ఎం గుంజ పడుగు రఘుపతి, చీఫ్ కోఆర్డినేటర్, ఆర్జీ-3 డివిజన్ అధికార ప్రతినిధి బి.సుదర్శనం, హానరే బుల్ సెక్రటరీ, డీవైపీఎం వడ్లకొండ సునీల్ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్పోర్ట్స్ సూపర్వైజ ర్ పర్వ శ్రీనివాస్, కో ఆర్డినేటర్ కె.వి. నర్సింహా రెడ్డిలు ఈ పోటీలను పర్యవేక్షించారు.

# పుట్ట మధును తిడితేనే పదవులు వస్తాయని ఆశ పడకు

### - పార్టీలు మార్చిన నీ చరిత్ర మరువకు
### - మరోమారు పుట్ట మధు పై నోరు జారితే సహించేది లేదు
### - కాంగ్రెస్ నేతకు బీఆర్ఎస్ నాయకుల హెచ్చరిక

**సూర్య, సెంటినరీ కాలనీ**

మంథని నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి దశాబ్దాల కాలం అధికారంలో కొనసాగిన కాంగ్రెస్ పాలనలో నాలుగున్నరేండ్ల బీఆర్ఎస్ పాలన పై బహిరంగ చర్చకు సిద్ధమా... అని కాంగ్రెస్ నేతకు బీఆర్ఎస్ నాయకులు సవాల్ విసిరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. పదవులకు ఆశపడి మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబుల మెప్పు కోసం పుట్ట మధును దూషిస్తున్నావని, ఇక పై నీ పద్ధతి మార్చుకోవాలని లేని యెడల తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.యూట్యూబ్ ఛానల్ పెట్టి పాడిందే పాట పాడుతూ.. రాజకీయంగా బీఆర్ఎస్ నాయకులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నావని, సంస్కారానికి నిలువెత్తు నిదర్శనం మీ మంత్రి శ్రీధర్ బాబు అని చెబుతుంటారే.. మీకు నేర్పిన




సంస్కారంతోనే.. మాట్లాడుతున్నావా... అని ప్రశ్నించారు. అధికార పలుకుబడితో బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు పిర్యాదులు చేసి కేసులు పెట్టించే నైజామ్ నీది.. దానిపై చట్టం మీద ఉన్న నమ్మకంతో హైకోర్టును ఆశ్రయించి తప్పుడు పిర్యాదు చేసిన.. తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకునేలా చేస్తామని హెచ్చరించారు. రద్దుయైన పదవులనే చెప్పుకుంటూ తిరుగుతున్నావని మీ కాంగ్రెస్ పార్టీ నాయకులే చెబుతున్నారని సిగ్గు శరం ఉన్నవాళ్లు ఇలా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యేలుగా ఏ పార్టీ అభ్యర్థులు అధికారం చేలాయించారు. వారు చేసిన అభివృద్ధి ఏమిటి.. నాలుగున్నరేండ్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసేందేమిటో తేల్చుకుందాం అంటూ మరోమారు బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. బహిరంగ చర్చకు కేవలం నీ వర్గంతో పాటు.. నీ వ్యతిరేక వర్గాన్ని కూడ తీసుకుని రా మేము సంసిద్ధంగా ఉన్నా మంటూ పిలుపునిచ్చారు.ఇకనైనా పుట్ట మధుపై, బీఆర్ఎస్ నాయకులపై అవాకులు, చేవాకులు మాట్లాడితే తగిన మూల్యం చెల్లించాలిసి వస్తుందని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో కమాన్ పూర్ మాజీ జడ్పీటీసీ మేకల సంపత్ యాదవ్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, పెంచికల్ పేట్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్, తోట రాజ్ కుమార్‌లు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

**సూర్య మంథని**

విద్యార్థుల ఆరోగ్యమే మాకు ముఖ్యమని గురుకుల ప్రిన్సిపల్ శ్రీనాథ పేర్కొన్నారు. బుధవారం



మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల (బాలురు) ప్రిన్సిపాల్ శ్రీనాథ్ అధ్యక్షతన ఆర్బిఎస్కే వైద్యులు విజయ కుమార్, ఐశ్వర్య ఆధ్వర్యంలో అనీమియా ముక్త్ భారత్ లో భాగంగా రక్త పరీక్షలు, హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 5,6,7 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి, విద్యార్థులకు అవసరమైన ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనాథ్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యమే మాకు ముఖ్యమని, విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువు మీద శ్రద్ధ వహిస్తారని ఆయన తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం గురుకులాల పట్ల అత్యంత జాగ్రత్తతో వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, పాఠశాల హెల్త్ సూపర్వైజర్ కృష్ణకుమారి, ఫార్మసిస్ట్ శారద, ఏఎన్ఎం నిర్మల, సహాయకులు అబ్రు, తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ గర్భధారణ వల్లే మేలు జాతి ఆడ దూడలు

**సూర్య ముత్తారం**

కృత్రిమ గర్భధారణ వల్లనే మేలు జాతి ఆడ దూడలు జన్మిస్తాయి. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ సూపర్ వైజర్ రాఘవ ఆధ్వర్యంలో



మచ్చుపేట గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం సందర్భంగా పాడి రైతులకు కృత్రిమ గర్భధారణపై అవగాహన కల్పించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా అధిక పాల దిగుబడి పెరుగుతుందని, మేలుజాతి దూడలు జన్మిస్తాయని మండల పశు వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్, రేఖ వీఏ పాడి రైతులకు అవగాహన కల్పించారు. సూపర్ వైజర్ రాఘవ మాట్లాడుతూ గొపాలమిత్ర ద్వారా 90% ఆడ దూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందని దాని విలువ 675 రూపాయలు, పాడి రైతులకు సబ్సిడీపై 250 రూపాయలకే, ముర్రా, సాహివాల్, గిర్, హెచ్ ఎఫ్ జేర్సీ జాతులు అందిస్తున్నామని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భకోశం వ్యాధి చికిత్సలు, ముప్పై ఎనిమిది కృత్రిమ గర్భధారణ, రెండు దూడలకు నట్టల నివారణ మందులు అందించారు. ముప్పై ఆరు పశువులకు సాధారణ చికిత్స చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రులు సారయ్య, రాములు, పశుసంవర్ధక సిబ్బంది వెంకటేష్, పాడి రైతులు పాల్గొన్నారు.

## మోహన్ బాబు పైశాచిక దాడిని ఖండించిన 'ఖని' ప్రెస్ క్లబ్

**సూర్య-గోదావరిఖని:**

న్యూస్ కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు పైశాచిక దాడిని గోదావరిఖని ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. హైదరాబాద్ లోని జల్ పల్లిలో మంగళవారం రాత్రి సినీ నటుడు మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన సంఘటనను కవరేజ్ చేయడానికి వెళ్ళిన టీవీ9 జర్నలిస్ట్ రంజిత్ పై మోహన్ బాబు దాడి చేయడం పట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ప్రధాన కార్యదర్శి పందిళ్ళ శ్యామ్ సుందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంజు మనోజ్ తో పాటు జర్నలిస్ట్ లు ఇంటిలోకి వెళ్ళిన సమయంలో మోహన్ బాబు టీవీ లోగోను చేతిలోకి లాక్కొని జర్నలిస్ట్ పై దాడికి పూనుకున్నాడని, వార్త సేకరణలో ఉన్న జర్నలిస్ట్ పై మోహన్ బాబు ఇలా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. జర్నలిస్ట్ పై దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబుపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

### - జి ఎం లు నరేంద్ర, కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ లో ఈ నెల 23న నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వేంకటేశ్వర్లు అన్నారు. సంబంధిత గనుల, విభాగాల అధికారులతో బుధవారం జి.యం.కార్యాలయం నందు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో అదేవిధంగా వివిధ గనులు, విభాగాల్లో నిర్వహించాల్సిన సింగరేణి దినోత్సవ వేడుకలకు సంబంధించి ఏర్పాట్లపై దృష్టి సాధించి వేడుకలు విజయవంతం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటు జిఎంలు జి. రఘుపతి, బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ వై.వి. శేఖరబాబు, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ అధికారులు సి. హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు కె.చంద్రశేఖర్, రాజేంద్ర కుమార్, కాశీ విశ్వేశ్వరరావు, కె.ఐలయ్య, పి.రాజారెడ్డి, ఆర్.రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, గుర్రం శ్రీహరి, వివిధ గనుల విభాగాధిపతులు, సంక్షేమ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు సరైన టైంలో మెటీరియల్ ఇవ్వాలి

### - ఓల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారునికి ఇంక్రిమెంట్ ఇవ్వాలి
### - ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.వి.రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణిలో క్రీడాకారులకు సరియైన టైంలో క్రీడా మెటీరియల్ అందించాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై.వి. రావు డిమాండ్ చేశారు. సెంటినరి కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రీడాకారులకు జరుగుతున్న అన్యాయాన్ని, మెటీరియల్ సప్లై విషయంలో, క్రీడాకారుల ఎంపికలో, రాజకీయ జోక్యం ఉండదన్నారు. క్రీడాకారులకు సరైన మెటీరియల్ సరైన టైంలో ఇవ్వాలని, గోల్డ్ మెడల్ సాధించిన క్రీడాకారులకు ప్రోత్సాహంగా ఒక ఇంక్రిమెంట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కోల్ ఇండియా స్థాయి సెలక్షన్లో రాజకీయ నాయకుల యూనియన్ నాయకుల జోక్యం వద్దని కోరారు. ప్రతిభ ఉన్నవారిని ఎంపిక చేస్తే కోల్ ఇండియాలో తీవ్ర పోటీ ఇచ్చి, మెడల్స్ తెచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.

## సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ నియామకం

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ కోర్టు సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ గా సీనియర్ న్యాయవాది నేరెళ్ళ శంకరయ్యను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బుధవారం సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ సమక్షంలో శంకరయ్య పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి గణేష్‌తో కలిసి పలువురు న్యాయవాదులు శంకరయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులుతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులు పదోన్నతులను సద్వినియోగం చేసుకోండి

## - ఎస్.ఓ.టూ.జీఎం రఘుపతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



మహిళా ఉద్యోగులు పదోన్నతులను సద్వినియోగం చేసుకోవలని ఆర్జీ-3 ఎస్.ఓ.టూ.జీఎం గుంజపడుగు రఘుపతి అన్నారు.సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు గనులు, విభాగాలలో వారికోసం గుర్తించబడిన హోదాలలో పనిచేస్తూ, పదోన్నతులు పొందేందుకు ఉన్నటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జీఎం కార్యాలయంలోని వివిధ విభాగాల్లో బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లుగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులకు బుధవారం నాడు సంబంధిత కమిటీ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. వారికి సర్ఫేస్ లో పని చేసేందుకు వీలుగా ఉన్నటువంటి 16 రకాల పోస్టుల గురించి క్షుణ్ణంగా తెలియజేసి, ఆ హోదాలలో ఉండే పని విధానాన్ని కూడా వివరించారు. ఈ కౌన్సిలింగ్ కు మొత్తం 16 మంది మహిళా బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్ ఉద్యోగులు హాజరయ్యారు. దీని ఆధారంగా మహిళా ఉద్యోగులు ఎంచుకున్న పోస్టులకు సంబంధించిన శిక్షణను అందించి, విధులకు పంపించడం జరుగుతుందని అన్నారు. కావున మహిళా ఉద్యోగులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రయోజనంతో పాటు, భవిష్యత్తులో పదోన్నతులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈడీ కాలేపు చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృపానంద్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ 2024 క్రీడా పోటీలను ప్రారంభించిన మంథని మున్సిపల్ చైర్ పర్సన్

**సూర్య, మంథని**



మంథని మున్సిపల్ ఆధ్వర్యంలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మున్సిపల్ లెవల్ సీఎం కప్ - 2024 క్రీడా పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా సీఎం కప్ - 2024 మంథని మున్సిపల్ స్థాయి కబడ్డీ, కో-కో,వాలీబాల్ పోటీలను ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడల పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ,మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారం క్రీడాకారులకు ఎప్పుడు ఉంటుందని. క్రీడాకాం ులకు సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి పరంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. విద్యార్థులు గెలుపోటములు సాధారణంగా భావించి గెలిచినవారు రాబోయే కాలంలో రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని, భవిష్యత్తులో మన ప్రాంతానికి, మీఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నానని అదేవిధంగా ఓడి పోయినవారు ఓటమి గెలుపుకు తొలిమెట్టు గా భావించి నిరుత్సాహపడకుండా మరింత క్రీడా నైపుణ్యంతో రాణించాలని, క్రీడారంగంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్స్ వి కె రవి, చొప్పకట్ల హనుమంతు, గుండా పాపారావు, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ప్రభుత్వ హై స్కూల్ హెచ్ఎం సురేష్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కోమురోజు శ్రీనివాస్, మాధురితో పాటు పలువురు పాల్గొన్నారు.

# జయరాజుకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు

**- సింగరేణికి గర్వకారణం**

**- సింగరేణి భవన్ లో ఆత్మీయ అభినందన సభలో సీఎండీ ఎన్.బలరామ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి ఉద్యోగి, కవి జయ రాజ్ తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్రకు గుర్తింపుగా తామ్ర పత్రం, నగదు పురస్కారంతో సన్మానించబోతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన సింగరేణీయులందరికీ గర్వకారణమని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. కవిగా ప్రజా చైతన్య ఉద్యమాల్లో ఆయన ముఖ్య పాత్ర పోషించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు, అక్షరాస్యత పెంపునకు తన రచనల ద్వారా ఎంతో కృషి చేశారన్నారు. మంగళవారం సింగరేణి భవన్ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన తొమ్మిది మంది కళాకారుల జాబితాలో జయ రాజు కు చోటు దక్కడం సింగరేణీయులందరికీ లభించిన గౌరవమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, డైరెక్టర్(పర్సనల్, పి అండ్ పి) జి.వెంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్, జీఎం(ఐఆర్, పీఎం) కవితా నాయుడు మాట్లాడుతూ.. ప్రజా కవిగా జయ రాజ్ ఎన్నో స్ఫూర్తి గీతాలు రాశారని కొనియాడారు. ఈ సందర్భంగా జయ రాజ్ మాట్లాడుతూ.. సింగరేణి అందించిన సహకారం, ప్రోత్సాహం వల్లే తాను కవిగా, ఉద్యమ కారుడిగా ఉన్నత స్థాయికి చేరుకోగలిగానని భావోద్వేగానికి గురయ్యారు. సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రెండు రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు


**సూర్య-పెద్దపల్లి రూరల్**



తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రాక్టు ఉద్యోగులందరికీ రెగ్యులర్ చేయాలని చేస్తున్న సమ్మె రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా పెద్ద పల్లి శిబిరాన్ని ప్రముఖ విద్యావేత్తలు ఉపాధ్యాయ సంఘ నాయకులు తెలుగు పండిత సంఘ నాయకులు సట్టు కనకయ్య, జిల్లా శాఖ అధ్యక్షులు కర్రు సురేష్ సందర్శించి వారి యొక్క సంపూర్ణ మద్దతును ప్రకటించారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల రాష్ట్ర ఉపాధ్యక్షులు త్రిదండపాణి సురేందర్ కుమార్ ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ న్యాయమైన కోరికలను నెరవేర్చాలని నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై వున్నదని తెలిపారు . ఈ సమ్మె కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు తిప్పని తిరుపతి, రాష్ట్ర ముఖ్య సలహాదారు కుంభాల సుధాకర్ ,బాలసాని వెంకటేశం సుందరగిరి శ్రీనివాస్, కోల నాగరాజు పిట్ట భాస్కర్ ,కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు పుల్లూరి సంధ్యా రాణి. తాళ్లపల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన ట్రస్ట్ కు విరాళం అందజేత

**సూర్య, చొప్పదండి**



చొప్పదండిలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయ అన్నదాన ట్రస్టు ఏర్పాటుకు చొప్పదండి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి -సాంబయ్యలి కుటుంబ సభ్యులు 1,18,116 రూపాయలు,చెట్టిపెల్లి కళావతి - దామోదర్ కుటుంబ సభ్యులు 18,115/- రూపాయలు ఆలయ కమిటీ కమిటీ సభ్యులకు అందజేశారు.వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ అయ్యప్పస్వామి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని కమిటీ సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షుడు ఎలిగేటి రాములు, ఐట్ల మల్లేశం, మామిడాల నిరంజన్, చెట్టిపెల్లి వెంకటేష్, దండె లింగన్న, దూస రాము, మల్లేశం, రమేశ్, ప్రకాష్ స్వాములు ఉన్నారు.

# సింగరేణి స్విమ్మింగ్ బంగారు ఉద్యోగులు వీరే

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ అథ్లెటిక్స్ స్విమ్మింగ్ పోటీలు సెంటినరీ కాలనీ ఆర్జీ 3 రాణి రుద్రమదేవి స్టేడియం లో బుధవారం నిర్వ హించారు. ఇందులో భాగంగా స్విమ్మింగ్ పోటీలలో ఫ్రీ స్టైల్ విభాగంలో ప్రదీప్ కుమార్ (అడ్రియాల/ఆర్జీ-3), బ్యాక్ స్ట్రోక్ విభాగం లో తుమ్మల సాయినాథ్ రెడ్డి (అడ్రియాల/అర్జీ-3), బ్రెస్టోర్క్ విభాగములో నాగుల అఖిల్ (భూపాల పల్లి), బట్టర్ ఫ్లై విభాగంలో తాళ్ల నరేష్ (భూపాలపల్లి) లు బంగారు పతకం సాధించారు. వీరిని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు, అడ్రియాల జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జీఎం అల్లి రాజేశ్వర్ రెడ్డి అభినందించారు.

# మీడియా ప్రతినిధులపై మోహన్ బాబు దాడిని ఖండించిన టీడబ్ల్యూజేఎఫ్

**సూర్య, హుజురాబాద్**

మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మెర తిరుపతి, కుడితాడు బాపురావులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉన్న మీడియాకు జవాబుదారిగా ఉండాల్సిన వ్యక్తులు అసహనంతో భౌతిక దాడులకు పాల్పడడం సరైంది కాదని పేర్కొన్నారు. సమాజానికి వాస్తవాలు చెప్పడం కోసం పాత్రికేయులు వృత్తి నిబద్ధతతో పనిచేస్తారని, అలాంటి మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్ బాబు మీడియా కు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్ బాబుపై కేసు నమోదు చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఘనంగా గీతా జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గీతా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో చిన్నా రులు శ్రీకృష్ణులు రాధమ్మ సత్యభామ వేషధారణలో పాల్గొన్నారు. గీతా జయంతి సందర్భంగా పాఠశాలలోని చిన్నారులందరూ అష్టాదశ శ్లోకి గీత శ్లోకాలు పఠనం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిదుర సురేష్, అతిథులుగా CA మహేష్, విద్యాపీఠం పాలక మండల సభ్యులు ఎలగందుల సత్యనారాయణ వక్తగా హాజరయ్యారు. ఎలగందుల సత్యనారాయణ సందేశం ఇస్తూ కృష్ణుడి తోడు ఉండగా అర్జునుడికి ఆయుధాలు అవసరం లేదు అని అన్నారని అలాగే వెన్న దొంగిలించడానికి కృష్ణుడు చేసిన చిలిపి పనులని, భగవద్గీతను చదవడం వల్ల ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. ఇంటింటికి భగవద్గీతలో భాగంగా డాక్టర్ నాళ్ల సత్య విద్యసాగర్ భగవద్గీత పుస్తకాలను విద్యార్థులకు అందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సహ కార్యదర్శి కొండా గంగాధర్, తదితరులు పాల్గొన్నారని ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

# ఎస్ ఆర్ ఆర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

**సూర్య కొత్తపల్లి**



ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ సైన్స్ ఆర్ట్స్ కళాశాల జంతు శాస్త్ర విభాగము మరియు ఫిషరీస్ విభాగము ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం పరిశోధనా కేంద్రాన్ని ఎంటమాలోజీ విభాగాన్ని మరియు వర్మీ కంపోస్ట్ విభాగాన్ని విద్యార్థులు సందర్శించారు. ఎంటమాలోజి విభాగములో సీతా కోక చిలుక రకాలు వివిధ రకాల కీటకాలు గూర్చి విద్యార్థులు తెలుసుకు న్నారు. వర్మి కల్చర్ లో ఏ విధంగా సులువుగా వర్మి కంపోస్టు తయారు చేసే విధానాన్ని మరియు వర్మి కంపోస్టులో వినియోగించే వానపాముల గూర్చి విద్యార్థులు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట్ల రామకృష్ణ జంతు శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ జ్యోతి లక్ష్మి అసోసియేట్ ప్రొఫెసర్ విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం ఇవ్వడంతో పాటుగా తరగతి గదిని క్షేత్రంలోనికి తీసుకెళ్లి పూర్వకంగా ప్రత్యక్షంగా అనుభవపూర్వకంగా ప్రత్యక్షంగా వీక్షించడం వలన ఏ విధంగా వర్మి కంపోస్టు ను తయారు చేసుకొని చిన్న కుటీర పరిశ్రమను పెట్టుకోవచ్చును. వివిధ రకాల కీటకాలు ఏ విధంగా పంటలను నాశనం చేస్తాయో మరియు దానికి అనుగుణంగా కీటకాల యొక్క రకాలను గూర్చి నేర్చుకునే అవకాశం ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ కె కిరణ్ మై డాక్టర్ రవీందర్ రావు డాక్టర్ సురేందర్ రెడ్డి డాక్టర్ కల్పన మరియు సమత లు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి నుండి ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దడమే లక్ష్యం

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



3సూర్య,చొప్పదండి

చొప్పదండిలోని బాలుర ఉన్నత పాఠశాలలో సీఎం కప్ ముగింపు సమావేశం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఆటలు అంటే విముఖత స్థాయి నుంచి ప్రపంచంలో ఉన్నత స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలనేదే ఉద్దేశమన్నారు. ప్రభుత్వం అందుకోసమే గ్రామీణ స్థాయి నుంచి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో మంచి నాయకత్వ లక్షణాలు పెంపోదించు తాయని శరీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కప్ లో పాల్గొన్న ప్రతి ఒక్క అది .కారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు యువతకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గెలు పొందిన జట్లకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు కొత్తూరి మహేష్,కౌన్సిలర్ లు మానస గంగయ్యగౌడ్, కొట్టె అశోక్, మండల అభివృద్ధి అధికారి ఆర్ వేణుగోపాల్ రావు, మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్,ఎస్సై అనూష కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# జనమంచి గౌరీజీ యువ పురస్కారాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**- ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్**



**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

సేవా కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్న యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరము అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జనమంచి గౌరీజీ సేవా పురస్కారాలను అందిస్తున్నట్లు ఏబీవీపి కరింనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ తెలిపారు. ఈ మేరకు బుదవారం జిల్లాకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, ఈనెల 23నుండి 25వ తేదీ వరకు సిద్దిపేటలో ఏబివిపి 43వ రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహసభల్లోనే యువ పురస్కార్ అవార్డులు అందించనున్నామన్నారు. వివిధ సేవా కార్యక్రమాలతో ప్రజలకు సేవ చేస్తున్న 40యేళ్ళలోపు యువకులు పురస్కారాల కోసం ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఎంపికైన వారికి రూ.50వేల నగదుతో పాటు, జ్ఞాపిక అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తి గలవారు దరఖాస్తులను sosabvptg@gmail.com మెయిల్ చేయాలని సూచించారు. మిగతా వివరాల కోసం ఏబివిపి రాష్ట్ర కార్యాలయం 9440804821 గానీ, 9490866833 (రామక్రిష్ణ), 7702246262 (ప్రమోద్), 9440106774 (మురళి) నంబరులో సంప్రదించవచ్చునని వివరించారు.

# ప్రజల అవసరాలకనుకూలంగా అభివృద్ధికి సుడా నిధులు కేటాయిస్తాం

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**- మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



ప్రజల అవసరాలకనుకూలంగా అభివృద్ధికి సుడా నిధులు వెచ్చిస్తామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం రెండవ డివిజన్ పరిధిలోని శివాలయం పక్కన మహిళా సమాఖ్య భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ సుడా వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డివిజన్ లోని పద్నాలుగు వందల మంది మహిళా సమాఖ్య గ్రూపుల మహిళలకు ఉపయోగపడే విధంగా స్థానిక కార్పొరేటర్ గంట కళ్యాణి శ్రీనివాస్ స్థానిక నాయకులు దండి రవీందర్, ముల్కల కవిత సమాఖ్య గ్రూపుల విజ్ఞాపన మేరకు ప్రస్తుతం పది లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగిందని అవి సరిపోకపోతే మరిన్ని నిధులు వెచ్చించయినా భవన నిర్మాణం పూర్తి చేసి అందిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈ రాజేంద్ర ప్రసాద్,ఏఈ రమేష్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,సమైఖ్య సంఘాల అధ్యక్షులు జానం పేట అంజలి,హాజీరా సుల్తానా, రౌతు లలిత, రాచూరి ప్రవంతి,సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూతనిచ్చిన కౌన్సిలర్

**సూర్య, సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల పట్టణం వెంకంపేటకు చెందిన మహమ్మద్ రౌఫ్-కరీమ బీల కుమారుడు మహమ్మద్ నదీమ్ వివాహం సందర్భంగా స్థానిక 36 వార్డ్ కౌన్సిలర్ కల్లూరి రాజు 50 కిలోల బియ్యాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వరుని బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కి కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, కొక్కుల నర్సయ్య, కోడూరి మల్లేశం, సిరిగిరి శేఖర్,లింగంపెల్లి దేవయ్య,గోక లక్ష్మీ రాజాం,గెంట్యాల తులసీదాస్, అడిగొప్పుల దేవదాస్, బొల్లి అంబదాస్, బింగి శ్రీధర్‌లు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- తక్షణమే సినీనటుడు మోహన్ బాబును అరెస్ట్ చేయాలి**

**- అతికం రాజశేఖర్ గౌడ్ డిమాండ్**



**సూర్య, కొత్తపల్లి**

టీవీ9 జర్నలిస్టు పై మోహన్ బాబు చేసిన దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. విచక్షణ కోల్పోయి టీవీ 9 జర్నలిస్టు రంజిత్ పై దాడి చేయడం హేయ మైన చర్యని , ఆయనపై తక్షణమే తెలంగాణ రాష్ట్ర డిజిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సినీ నటుడు మోహన్ బాబు పై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని తెలిపారు.

# బీసీలకు స్థానిక సంస్థలలో అధిక రిజర్వేషన్లు కల్పించాలి

**- కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్, అను మల్ల చంద్రమౌళి**



**సూర్య, కొత్తపల్లి**

బీసీలకు స్థానిక సంస్థలలో అధిక రిజర్వేషన్లు కల్పించాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్, సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజుల నుండి బీసీలు రిజర్వేషన్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అధిక రిజర్వేషన్లను బీసీలకు ఇవ్వాలని తద్వారా రాజకీయాలలో కూడా బీసీలకు వాటా ఇచ్చినట్లు అవుతుందని అన్నారు. స్థానిక సంస్థలలో అధిక శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అనుమల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

# మల్కపేట యాదవ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షులు గా ఎక్కలదేవి రాము యాదవ్**



**సూర్య, కోనరావుపేట**

కోనరావుపేట మండలం మల్కపేట యాదవ సంఘం అధ్యక్షులుగా ఎక్కలదేవి రాము యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మల్కపేట లోని యాదవ సంఘ భవనంలో జరిగిన యాదవ సంఘ సమావేశంలో యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా ఎక్కలదేవి రాము యాదవ్, ఉపాధ్యక్షులు గా ఎక్కల దేవి పుట్టయ్య, కోశాధికారి గా సింగిటి బీరయ్య, ప్రధాన కార్యదర్శి గా ఎక్కలదేవి శ్రీనివాస్,సలహాదారు గా బొల్లు పరుశరాములు,కార్యవర్గ సభ్యులుగా ఎక్కల దేవి పెద్దిరాజు,కట్ల దేవయ్య,గెంటె కొమురయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి

**- ఎంఈఓ మురళి నాయక్**

**సూర్య, కోనరావుపేట**



విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలని మండల విద్యాధికారి మురళి నాయక్ అన్నారు. సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల్లో భాగంగా బుధవారం ధర్మారం పాఠశాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి ఆటల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. ఖో ఖో పోటీల్లో ధర్మారం బాలికల జట్టు మొదటి బహుమతి గెలుచుకున్న సందర్భంగా వారిని అభినందించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ వెంగళ వెంకటేశ్వర్లు, పంచాయితీ సెక్రటరీ శ్రీకాంత్,వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గీత కార్మిక మహిళా సంఘం అధ్యక్షురాలుగా తాళ్లపల్లి సంధ్య గౌడ్ నియామకం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన సర్వాయి పాపన్న గీత కార్మిక విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశురాం గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ గత 12 సంవత్సరాల సంఘం ద్వారా జరిగిన పోరాట కార్యక్రమాలు సర్వాయి పాపన్న గుట్ట శ్రేణి గ్రానైట్ క్వారీల బారిన పడక పడకుండా కాపాడిన పోరాటాలను తొలి వెలుగు ప్రజాస్వామిక విప్లవ వీరుడు సర్వాయి పాపన్న చరిత్రను ప్రజల్లోకి తీసుకువెళ్లిన విధాన నివేదికను సమర్పించారు. అనంతరం నిర్వహించిన సర్వ సభ్య సమావేశంలో తాళ్లపల్లి సంధ్య గౌడ్ ను జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సంధ్య గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల ప్రమాదాల బారిన పడకుండా సేఫ్టీ మూకలను ప్రభుత్వం ద్వారా అందేలా చూస్తాం అని ప్రమాదాలు జరిగినప్పుడు ఆస్పత్రి ఖర్చుకు 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు ప్రమాద బీమా కల్పించాలని.. మరణించిన వ్యక్తులకు దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు మరియు ఇంట్లో వారికి కుటుంబ బాధ్యతల కింద చదువుకునే వారికి ఆర్థిక సహాయం అందిస్తామని మరియు సర్వాయి పాపన్న పేరు మీద ఒక వేదిక మూడు ఎకరాలలో నిర్వహించాలని ప్రభుత్వం ద్వారా మంజూరు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. అనంతరం ఆమెను శాల్వాతో మరియు పూల బొకేతో కోడూరు పరుశురామ్ గౌడ్ ,కలర్ సత్తన్న సన్మానించారు.. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షురాలు తాళ్లపల్లి సంధ్య గౌడ్ తో పాటు సుధగోని రమ్య గౌడ్ బత్తిని సంధ్య గౌడ్, కేశబోని రామ గౌడ్ , ఇధు మమత గౌడ్ , ఆడెపు రజితగౌడ్ , చెప్యాల రజిత గౌడ్ తోపాటు కలర్ సత్తన్నకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక కనపర్తి కమిటీ ఎన్నిక

**సూర్య, వీణవంక**



తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బోళ్ల కొంరెల్లి ఆదేశానుసారం బుధవారం కనపర్తి గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక అధ్యక్షులు బోళ్ల కొంరెల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్దు రాములు, కోశాధికారి తాళ్లపెల్లి సంపత్, జిల్లా సీనియర్ కళాకారులు పదాల సత్యనారాయణ, జమ్మికుంట మండల అధ్యక్షుడు వేముల అశోక్, ఉపాధ్యక్షులు రంగు లింగయ్య, వీణవంక మండల ఉపాధ్యక్షుడు అల్లపురెడ్డి దేవేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి పర్లపల్లి భిక్షపతి ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ సలహాదారులుగా పెరు మాండ్ల సత్తయ్య, చొల్లేటి రాజిరెడ్డి, అధ్యక్షులు చుక్కల రవీందర్, ప్రధాన కార్యదర్శి పర్లపల్లి తిరుపతి, ఉపాధ్యక్షులు బొల్లు సదానందం, కర్నె తిరుపతి,సంయుక్త కార్యదర్శులు ఆరెల్లి శ్రీకాంత్, వడ్లకొండ పరశురాం, కోశాధికారి ముంజ రవీందర్, ప్రచార కార్యదర్శులు వేముల రాములు, కోల చరణ్, కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి, శ్రీనివాస్, మహేందర్, రమేష్, సదయ్య, కుమార్, శ్రీరామ్, రామచంద్రం, కుమారస్వామి, శ్రీకాంత్, దామోదర్, రాజు, శ్రీనివాస్, చిరంజీవిలు ఎన్నికయ్యారు.

# డ్రాయింగ్ కలరింగ్ పోటీలలో ప్రతిభ చాటిన సురభి హైస్కూల్ విద్యార్థులు

**సూర్య, గంగాధర**



జాతీయస్థాయి రంగోత్సవ్ లో భాగంగా డ్రాయింగ్ కలరింగ్ పోటీలలో మండలం లోని మధుర నగర్ చౌరస్తాలో గల సురభి కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు పాఠశాల కరస్పాండెంట్ వీరేశం తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బుధవారం గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ను అందజేశారు. కలరింగ్ పోటీలలో దాదాపు 109 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 24 మంది విద్యార్థులు వివిధ కలరింగ్ లలో ప్రతిభను చూపినందుకుగాను వారందరికీ ప్రశంస పత్రాలతో పాటు మెడల్స్ ను అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీర నర్సయ్య, కలరింగ్ నిర్వాహకులు కె రామానుజాచారి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలి

**సూర్య కోరుట్ల రూరల్**

చలో మాదిగ చలో కోరుట్ల మండలం మరియు పట్టణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈనెల 13 శుక్రవారం ఉదయం 10:30 గంటలకు కోరుట్ల కొత్త బస్టాండ్ లో సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ సమీపం నుండి. ఆర్డీఓ కోరుట్ల. కార్యాలయం వరకు డప్పుల గజ్జలతో. భారీ ఊరేగింపు తలపెట్టినామని, ఈ కార్యక్రమానికి మండలంలోని పట్టణంలోని మాదిగ ఉపకులాల సోదరులు అందరు హాజరుకావాలని ముఖ్యంగా గ్రామీణ



ప్రాంతంలోని డప్పు కళాకారులతో పాటు కుల సంఘం పెద్దమనుషులు అందరూ కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనతడుపుల అంజయ్య కల్లూరులోఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బలవంతుల సురేష్ మాదిగ. మండల పట్టణ అధ్యక్షులు ఎర్ర శంకర్ మోర్తాడ్ రాజశేఖర్, డివిజన్ నాయకులు శనిగారపు వినోద్, కౌన్సిలర్లు గంధం గంగాధర్, పేర్ల సత్యం, లక్ష్మీనారాయణ, సింధు, నలగొండయ్య, అల్లం రాజమౌళి, కుంటాల శ్రీనివాస్, బాబురావు, మాజీ సర్పంచులు, ముత్తయ్య, నర్సింలు, బడుగు భూమేష్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో తప్పులు జరుగకుండా అర్హులైన వారిని గుర్తించండి

**- జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్. - ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఆకస్మికంగా తనిఖీ.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టినఅర్హులైన నిరుపేదలకు మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో ఎటువంటి తప్పులు జరగ కుండా పకడ్బందీగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికా రులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ జగిత్యాల జిల్లాలో ధరూర్, అర్బన్ లోని 9, 23 వార్డులలో సర్వేని తనిఖీ చేసి సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందీగా అర్హులైన వారిని గుర్తించాలని అన్నారు. పకడ్బందీగా గ్రామపం చాయతీల వారిగా పంచాయతీ సెక్రెటరీ లను,



మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్ల ద్వారా ప్రభుత్వం రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జగిత్యాల జిల్లాలోని 18 మండలాలు, 5 మున్సి పాలిటీ లలో గత సంవత్సరం ప్రజాపాలన కార్యక్రమంలో ఇండ్లు లేని రెండు లక్షల రెండువేల 11 మంది దరఖాస్తులను సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో సర్వేను పూర్తి చేసేందుకు ఈ పథకం ద్వారా, అర్హత గల కుటుంబాలకు ఇల్లు కల్పించే లక్ష్యంతో, సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఇ రాజేశ్వరరావు, జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్, జగిత్యాల మునిసిపల్ కమిషనర్ చిరంజీవి, కోరుట్ల మునిసిపల్ కమిషనర్ తిరుపతి, ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్మశానంలో వదిలిన అమ్మకి వృద్ధ ఆశ్రమంలో ఆశ్రయం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణం లోని చిలుకవాడ కి చెందిన అలకొండ రాజవ్వ అనే వృద్ధురాలిని తన కొడుకు శ్రీనివాస్ మోతే స్మశాన వాటిక లోని గదిలో వదిలివేల్లగా, జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ కొడుకులకు



కౌన్సిలింగ్ ఇవ్వడం తో సంక్షేమ శాఖ సఖి కేంద్ర సహాయం లో ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వృద్ధురాలిని పోలిసుల సహాయం తో కొడుకులు శ్రీనివాస్, గోపాల్ లకు అప్పజెప్పడం జరిగింది. కాని వారం తిరగకుండానే కొడుకు శ్రీనివాస్ మల్లి వృద్ధురాలిని శ్మశానం లోని గదిలో వదిలి వెళ్లారు. సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బి నరేష్ ఆదేశాల మేరకు ఫీల్డ్ అధికారి కొండయ్య సఖి సిబ్బంది సహాయం తో వృద్ధురాలిని బుధవారం వృద్ధ ఆశ్రమం లో చేర్చారు. ఈ సందర్భంగా జగిత్యాల ఆర్ డి వో మధుసుదన్ మాట్లాడుతూ నడువలేని పరిస్థితులలో ఉన్న వృద్ధురాలి పోషణ సంరక్షణ చూసుకోకుండా కటినంగా స్మశానంలో విడిచిపెట్టినందుకు, తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల నిర్వహణ, సంక్షేమ చట్టం, 2007లోని సెక్షన్ 24 ప్రకారం అలకుంట రాజవ్వ కుమారులు తిరుపతి , శ్రీనివాస్ , గోపాల్ , రవి లకు 3 నెలలు జైలు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. అదేవిదంగా వృద్ధురాలి కుమారులను జగిత్యాల మెయిన్టే న్స్ ట్రిబ్యునల్ ముందు హాజరు పరిచాలని పోలీసులను కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సూర్య -కోరుట్ల**

రాష్ట్ర ప్రభుత్వఆదేశాల మేరకు పట్టణములో మున్సిపల్ వార్డు ఆఫీసర్స్ నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను బుధవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పట్టణంలోని 3rd & 4th వార్డులలో పర్యవేక్షించారు . అలాగే సిబ్బందికి తగుసూచనలు జారీచేశారు.ఇట్టి కార్యక్రమములో కోరుట్ల ఆర్డీవో జివాకర్,మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి, తాసిల్దార్ కిషన్, వార్డు కౌన్సిలర్స్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, సాబీర్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ఆఫీసర్లుపాల్గోన్నారు.



## పసుపు సాగుపై అవగాహన సదస్సు

**సూర్య కోరుట్ల రూరల్**

పసుపు పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో పైడిమడుగు గ్రామం నందు గల రైతు వేదికలో ఆధునిక పద్ధతిలో పసుపు సాగు మరియు కోతానంతర యాజ మాన్య పద్ధతులు అనే




విషయం మీద అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది, ఈ సదస్సులో పసుపు పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త బి మహేందర్ మాట్లాడుతూ. ఆధునిక పద్ధతిలో పసుపు ఎలా సాగు చేపట్టాలో వివరించారు అదేవిధంగా శాస్త్రవేత్త పి శ్రీనివాస్ కోతానంతర యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు జిల్లా ఉద్యాన అధికారి దేవి ప్రసాద్ పసుపు మరియు ఆయిల్ పామ్ పంటలలో సాగు పద్ధతుల గురించి వివరించారు, మండల వ్యవసాయ అధికారి నాగమణి, మండల ఉద్యాన అధికారి శ్రీనివాస్ రెడ్డి, పంట సాగు పద్ధతులు మరియు సబ్సిడీల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎఫ్ బి ఓ చైర్మన్ డైరెక్టర్స్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## సాయి రామ దేవాలయంలో దత్త జయంతి వేడుకలు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణంలో రెండవ షిరిడిగా పేరుగాంచినశ్రీ సాయిరామ దేవాలయంలో దత్త జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం మొదలుకొని ఈనెల 15 ఆదివారం వరకు సామూహిక గురు చరిత్ర పారాయణ మహా యజ్ఞం ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు ఉదయం 9 గంటలకు నిత్య మండపారాధన, పారాయణం చేయు భక్తులచే దత్తాత్రేయ స్వామి వారికి, సాయినాథుని ఉత్సవమూర్తుల కు ప్రత్యేక ఫల పంచామృతాభిషేకములు అందరి ఆరోగ్యం కోసం ఆరోగ్య భాస్కరాధిచేత్ అన్న శాస్త్ర ప్రకారం అరుణ పారాయణము, సౌర హెూమము, సూర్య నమస్కారాల కార్యక్రమాలు నిర్వహించబడినవి.ఇట్టి కార్యక్రమము లో ఆలయ కార్య నిర్వహణ అధికారి కే, కాంతారెడ్డి,పారాయణం చేయు భక్తులు, పట్టణ పుర ప్రముఖులు, దేవాలయ అర్చకు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పక్కనే వ్యర్ధాలు..పేరుకు పోయిన చెత్త...!

**- కుక్కలు పందులు కోతుల స్వైర విహారం**
**- పట్టించుకోని అధికారులు**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట –నర్మాల ప్రధాన రహదారి గుండా వెంకటాద్రి చెరువు సమీపంలో ప్రధాన రహదారి పక్కనే చెత్తాచెదారం ఇతర వ్యర్ధాలు వేస్తున్నారు. కుక్కలు కోతులు పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో దుర్వాసన వస్తోంది.ఈ మార్గంలో మండల కేంద్రానికి వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ముక్కు మూసుకొని పోవాల్సి వస్తుందని గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రైల్వే స్టేషన్‌లో ఆటో స్టాండ్ ప్రారంభం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల లింగంపేట్ రైల్వే స్టేషన్ ఆవరణలో రైల్వే ప్రయాణికుల సౌకర్యం కోసం డీజిల్ ఆటో యూనియన్ రైల్వే స్టేషన్ ప్రాంగణంలో బుధవారం ఆటో స్టాండ్ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు ఎండి హాజీ భాయ్, గాజుల శీను, జోగ రంజిత్,సింగంచెట్టి మారుతి, సిరికొండ (బీజేపీ) శ్రీనివాస్, స్టేషన్ మాస్టర్ వామన్, ఆటో యూనియన్ సభ్యులు, చుట్టుపక్కల గ్రామాల నుండి తోటి కార్మికులు ప్రయాణికులు రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ సురక్షా సమితి ఆధ్వర్యంలో ఘనంగా గీతా జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**




జగిత్యాల జిల్లా కేంద్రంలోని భారత్ సురక్ష సమితి కార్యాలయంలో బుధ వారం గీతా జయంతి సందర్భంగా భారత్ సురక్షా సమితి నాయకులు. శ్రీకృష్ణ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత అంటే ఒక హిందూ ధర్మానికి కాకుండా ప్రపంచానికి ఒక దిక్సూచి లాంటిదని అన్నారు.ధర్మరక్షణ కోసం అర్జునునికి కర్తవ్య బోధ చేసిన శ్రీకృష్ణుడు ప్రపంచానికి గీత ను అందించారన్నారు. కేంద్ర ప్రభుత్వం పాఠ్యాంశాలలో భగవద్గీత పాఠ్యాంశాన్ని పెట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, పుప్పాల సత్యనారాయన, అక్కినపెల్లి కాశీనాదం, వేముల పోచమల్లు, నారెందుల శ్రీనివాస్, బాశెట్టి దుబ్బరజం, లక్ష్మ రెడ్డి, బండారి మల్లికార్జున్, బోగ దేవన్న, గడసు భూమయ్య, కొత్తకొండ బలాన్న తదితరులు పాల్గొన్నారు

## దుబ్బ రాజన్న ఆలయంలో రాతి దర్వాజలు ఏర్పాటు.

**సూర్య సారంగాపూర్**



జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం నందు రాజగోపురం యొక్క రాతి దర్వాజాలు ఆలయ పూజారులు వేదమంత్రోచ్చరణ మధ్య వైభవంగా నిర్వహించారు. దుబ్బ రాజన్న ఆలయం కు గత ప్రభుత్వం 62 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుండగా బుధవారం ఆలయ ముందు భాగంలో భక్తులు వచ్చే మార్గాన రాజగోపురం యొక్క రాతి దర్వాజాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ శ్రీ పోరండ్ల శంకరయ్య, కోల శ్రీనివాస్, బొడ్డుపల్లి రాజన్న, ఆకుల రాజిరెడ్డి, వాసం శ్రీనివాస్, పంగ కిష్టయ్య, దుగ్యాల మధుకర్ రావు, కొంగరి లింగారెడ్డి, గురునాథం లక్ష్మి, కొండ్ర రామచంద్రారెడ్డి, అత్తినేని నరేష్, బొక్కల రమేష్, తోడేటి గోపాల కిషన్, తోడేటి శేఖర్ గౌడ్, తేలురాజు,బూసి శంకర్ దేవాదాయ శాఖ కరీంనగర్ సహాయక ఇంజనీర్ సంతోష్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి వి.అనుష తదితరులు పాల్గొన్నారు.